RNI-TELTEL/2017/72695

25 సెప్టెంబర్ 2023

# శుభ తెలంగాణ

సోమవారం | మేడ్చల్

ఎడిటర్: చంద్రశేఖర్

సంపుటి : 6, సంచిక :202

వెల:3 రూ/-

www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## ఓటర్లకు ఎన్నికల కానుకలు.. యూత్‌కు డ్రైవింగ్ లైసెన్స్‌లు, స్పోర్ట్స్‌కిట్లు

మహిళలకు కుట్టు మిషన్లు, కుక్కర్లు, చీరలు, గోడ గడియారాలు

సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండెటోళ్లకు సెల్‌ఫోన్లు, ట్యాబ్ లు

గిఫ్టుల పంపిణీలో రూలింగ్‌పార్టీ అభ్యర్థులదే హవా.. ఆ తర్వాతి స్థానంలో బీజేపీ, కాంగ్రెస్ ఆశావహులు



వివరాలు 2లో..

## "మీ ప్రాణాలు జాగ్రత్త".. నిజ్జర్ హత్య తర్వాత ఖలిస్తానీలకు ఎఫ్‌బీఐ వార్నింగ్

హైదరాబాద్(శుభ తెలంగాణ): ఖలిస్తాన్ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ ని గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు ఈ ఏడాది జూన్ నెలలో కెనడాలోని సర్రే ప్రాంతంలో కాల్చి చంపారు. ఇప్పుడు ఈ హత్య కెనడా, ఇండియా మధ్య దౌత్యపరమైన వివాదానికి కారణమైంది. కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో నిజ్జర్ హత్యలో భారత ఏజెంట్ల పాత్ర ఉందని సంచలన వ్యాఖ్యలు చేశారు. కెనడా భారత దౌత్యవేత్తను బహిష్కరిస్తే ,

వివరాలు 2లో..




## డ్రగ్స్ కేసులో మరో దర్శకుడు, రచయిత అరెస్టు

- మాదాపూర్‌లో చిక్కిన వాసు వర్మ, పృథ్వీకృష్ణ.. 70 గ్రాముల కొకైన్, గంజాయి స్వాధీనం!
- ముంబైకి చెందిన ఈవెంట్ ఆర్గనైజర్ వద్ద వీరిద్దరూ డ్రగ్స్ తీసుకున్నట్టు గుర్తింపు
- ఇప్పటికే ఇద్దరు నిర్మాతలు, డైరెక్టర్ అరెస్టు.. నవదీప్‌ను ప్రశ్నించిన నార్కోటిక్ అధికారులు
- అతనికి 81 మందితో అనుమానాస్పద లింకులు!.. నేడు కలహార్‌రెడ్డి, రవి, సూర్యల విచారణ



హైదరాబాద్(శుభ తెలంగాణ): డ్రగ్స్ కేసులో మాదాపూర్ పోలీసులు దర్శకుడు మంతెన వాసు వర్మ, సినీ రచయిత మన్నేరి పృథ్వీకృష్ణను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 70 గ్రాముల కొకైన్‌తో పాటు పెద్ద ఎత్తున విదేశీ మద్యం, గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. రాయదుర్గం పోలీసులు డ్రగ్స్ కేసులో నిర్మాత కేపీ చౌదరిని జూన్‌లో అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. అదే నెలలో మరో డ్రగ్స్ కేసు వెలుగులోకి వచ్చింది. ఈ కేసులో వ్యాపారవేత్త కూడా అయిన వాసు వర్మ, పృథ్వీకృష్ణ నిందితులు. వాసు వర్మ 'బస్తీ' అనే సినిమాకు దర్శకత్వం వహించాడు. అతను పరారీలో ఉండటం, డైరెక్టర్ అనే విషయం పెద్దగా తెలియకపోవడంతో ఈ కేసు ఫోకస్ కాలేదు. వీరిద్దర్నీ మాదాపూర్ పోలీసులు 20 రోజుల క్రితం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ముంబైకి చెందిన ఈవెంట్ ఆర్గనైజర్ రాహుల్ అశోక్ వద్ద వీరిద్దరు డ్రగ్స్ తీసుకున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. ఈ విషయాన్ని సైబరాబాద్ పోలీసులు గోప్యంగా ఉంచడంతో పలు విమర్శలు

వివరాలు 2లో..

# బీ ఫాం నాకే..

## పోటీపై వెనక్కి తగ్గేది లేదన్న రాజయ్య

జనగామ, జహీరాబాద్, పటాన్?చెరులోనూ వర్గ విభేదాలు

వేములవాడ, భూపాలపల్లి, ఆసిఫాబాద్‌లో లీడర్ల మధ్య కుదరని సయోధ్య

చివరిదాకా చూసి కారు దిగుదామనుకుంటున్న కొందరు లీడర్లు



హైదరాబాద్(శుభ తెలంగాణ): : స్టేషన్‌ఘన్‌పూర్‌టికెట్‌పంచాయితీ మళ్లీ మొదటికి వచ్చింది. ఎమ్మెల్సీ కడియం శ్రీహరికి టికెట్?ఇచ్చినా బీ ఫాంపై సిట్టింగ్‌ఎమ్మెల్యే డాక్టర్?రాజయ్య ధీమాగా ఉన్నారు. రెండు రోజుల క్రితమే కడియం శ్రీహరితో పాటు రాజయ్యను ప్రగతి భవన్‌కు పిలిపించి కేసీ ఆర్ బుజ్జగించారు. కడియం గెలుపు కోసం పనిచేయా లని సూచించారు. రాజయ్యకు రైతుబంధు సమితి చైర్మన్‌గా అవకాశం కల్పిస్తామని కూడా ఇదే టైమ్?లో కేటీఆర్?హామీ ఇచ్చారు. పార్టీ వర్కింగ్ ?ప్రెసిడెంట్?ముందు ఈ ప్రపోజల్?కు దాదాపు ఓకే చెప్పిన రాజయ్య నియోజకవర్గంలోకి వెళ్లాక మాట మార్చారు. ఆదివారం తన అనుచరులతో సమావేశంలో ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. స్టేషన్?ఘన్?పూర్ నుంచి తానే పోటీ చేస్తానని తేల్చిచెప్పారు. టికెట్?విషయంలో వెనక్కి తగ్గేది లేదని, కలిసి ఫొటో దిగినంత మాత్రాన కాంప్రమైజ్?అయినట్టు కాదన్నారు. రైతుబంధు సమితి చైర్మన్ పదవి అనేది వట్టి ప్రచారమేనని కొట్టి పారేశారు. అన్ని పార్టీల కన్నా ముందే ఎన్నికల ప్రచారంలోకి దిగాలన్న లక్ష్యంతో కేసీఆర్115 సీట్లకు ఒకేసారి అభ్యర్థులను ప్రకటించారని, వారిలో కొందరిని మారుస్తామని అప్పుడే చెప్పా రని తెలిపారు. ఈ లెక్కన స్టేషన్?ఘన్?పూర్?టికెట్?తన దేనని అన్నారు. ఒకవేళ తనకు అవకాశం ఇవ్వలేకపోతే వరంగల్?ఎంపీ, ఎమ్మెల్సీగా అవకాశమిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఎవ్వరూ తొందర పడొద్దని.. కేసీఆర్? నాయకత్వంలోనే పని చేద్దామని సూచించారు. చాలా చోట్ల ఇదే పంచాయితీ జనగామలోనూ

వివరాలు 2లో..

## వేగం, ప్రగతి చెట్టపట్టాల్!

### మరో 9 వందేభారత్‌లు

11 రాష్ట్రాల గుండా ప్రయాణం

ప్రారంభించిన ప్రధాని మోదీ

యశ్వంత్‌పూర్‌కు 'వందే భారత్'

రాష్ట్రంలో మూడో ఎక్స్‌ప్రెస్ ప్రారంభం

'వందే'తో పురోగతి శకం: కిషన్‌రెడ్డి



హైదరాబాద్(శుభ తెలంగాణ): ప్రభుత్వం చేపట్టిన మౌలిక వసతుల కల్పన, వాటి వేగం 140కోట్ల మంది భారతీయ ఆకాంక్షలకు అనుగుణంగా ఉన్నాయని ప్రధాని మోదీ చెప్పారు. ఆదివారం ఆయన 11 రాష్ట్రాల గుండా ప్రయాణించే 9 వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను వర్చువల్‌గా ప్రారంభించారు. ఆయా రాష్ట్రాల గవర్నర్లు, సీఎంలు, కేంద్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రైల్వేల ఆధునికీకరణపై గత ప్రభుత్వాలు దృష్టిపెట్టలేదని

వివరాలు 2లో..

## నూతన ఆర్థిక కారిడార్.. ప్రపంచ విపణికి ఆధారం!

### 'మన్‌కీ బాత్'లో ప్రధాని మోదీ



హైదరాబాద్(శుభ తెలంగాణ): భారత్ ప్రతిపాదించిన, జీ20 కూటమి ఆమోదించిన ఇండియా-పశ్చిమాసియా-ఐరోపా ఆర్థిక కారిడార్ ప్రపంచ వాణిజ్యానికి శతాబ్దాలపాటు ఆధారమవుతుందని ప్రధాని మోదీ అన్నారు. ఇది మన గడ్డపై ప్రారంభంకావడం చరిత్రలో నిలిచిపోతుందని చెప్పారు. ఆదివారం

వివరాలు 2లో..

## బీసీలకు 34 సీట్లు ఇవ్వాల్సిందే!

### సర్వేల పేరుతో కోత పెట్టొద్దు..




అగ్రకులాల అభ్యర్థులంతా గెలుస్తారని రాసివ్వగలరా?

వాడీ వేడిగా కాంగ్రెస్ బీసీ నేతల భేటీ

సోనియా, ఖర్గేను కలవాలని నిర్ణయం

వివరాలు 2లో..

## ద్వంద్వ ప్రమాణాల ప్రపంచం

మార్పు కోసం రాజకీయ సంకల్పం కంటే రాజకీయ ఒత్తిడి ఎక్కువగా ఉందన్న జైశంకర్

భద్రతా మండలిలో ఇలాంటి తీరును ఎక్కువగా గమనిస్తామని వ్యాఖ్య

సంపూర్ణ పరివర్తన కోసం గ్లోబల్ సౌత్ ఒత్తిడి తెస్తుంటే గ్లోబల్ నార్త్ అడ్డుకుంటుందన్న జైశంకర్



హైదరాబాద్(శుభ తెలంగాణ): ఇప్పటికీ ఇది ద్వంద్వ ప్రమాణాల ప్రపంచమేనని, ప్రభావవంతమైన స్థానాల్లో ఉన్న దేశాలు మార్పు కోసం ఒత్తిడిని ప్రతిఘటిస్తున్నాయని, చారిత్రక ప్రభావం ఉన్నవారు ఆ సామర్థ్యాలను ఆయుధాలుగా మార్చుకుంటున్నారని విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్ అసహనం వ్యక్తం చేశారు. న్యూయార్క్ వేదికగా ఆయన పశ్చిమ దేశాల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐక్యరాజ్యసమితి, యూఎన్ ఇండియా, రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'సౌత్ రైజింగ్: పార్ట్‌నర్‌షిప్స్, ఇనిస్టిట్యూషన్స్, అండ్ ఐడియాస్' సమావేశంలో మాట్లాడారు. మార్పు కోసం రాజకీయ సంకల్పం కంటే రాజకీయ ఒత్తిడి ఎక్కువగా ఉందని భావిస్తున్నట్లు చెప్పారు.

వివరాలు 2లో..

# బీసీలకు 34 సీట్లు ఇవ్వాల్సిందే!

హైదరాబాద్, : టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీలో తీసుకున్న నిర్ణయం మేరకు బీసీలకు 34 సీట్లు కేటాయించాల్సిందేనని ఆ పార్టీ బీసీ నేతల సమావేశం స్పష్టం చేసింది. సర్వేల పేరుతో కోత పెట్టొద్దని, గెలిచే చోట్ల టికెట్లు ఇవ్వాలని కోరింది. ఉదయ్‌పూర్ డిక్లరేషన్ మేరకు సీట్ల కేటాయింపులో బీసీలకు న్యాయం చే యాలంటూ మంగళవారం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, సోనియాగాంధీలను కలిసి విజ్ఞప్తి చేయాలని తీర్మానించింది. రానున్న ఎన్నికలకు అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ వేగవంతమైన నేపథ్యంలో టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ బీసీ నేతలు ఆదివారం గాంధీభవన్‌లో సమావేశమయ్యారు. పీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య, వీహెచ్, కార్యనిర్వాహక అధ్యక్షుడు మహేషకుమార్ గౌడ్, ఉపాధ్యక్షులు సంగిశెట్టి జగదీశ్వర్‌రావు, చెరుకు సుధాకర్, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, పార్టీ ఓబీసీ నేత కత్తి వెంకటస్వామి తదితరులు సమావేశమయ్యారు. సర్వేలు, చేరికల పేరుతో బీసీ కోటా సీట్లకు కోతపడే అవకాశం ఉందన్న అభిప్రాయం సమావేశంలో వ్యక్తమైంది. పార్లమెంటులో మహిళా బిల్లుపై చర్చ సందర్భంగా ఎస్సీ, ఎస్టీలతో పాటు ఓబీసీలకూ రిజర్వేషన్ ఉండాలన్న రాహుల్ గాంధీ స్ఫూర్తికి ఇది విరుద్ధమన్న అభిప్రాయాన్ని బీసీ నేతలు వ్యక్తం చేశారు. 2018 ఎన్నికల్లోనూ గెలుపు ప్రాతిపదికగా సీట్ల కేటాయింపు జరిగిందని, ఆ ఎన్నికల్లో జానారెడ్డి, రేవంత్‌రెడ్డి, పద్మావతీరెడ్డి, జీవన్‌రెడ్డి తదితర అగ్రకులానికి చెందిన అభ్యర్థులు ఓడి పో లేదా అని పలువురు నేతలు ప్రశ్నించారు. ఈ ఎన్నిక ల్లో గెలుపు ప్రాతిపదికగా అగ్రకులాలకు కేటాయించే సీట్లలో ఆయా అభ్యర్థులు గెలుస్తారని హామీ ఇవ్వగలరా అన్నారు. దశాబ్దాలుగా పార్టీని నమ్ముకున్న బీసీ నేతలను కాదని, ఇంకా పార్టీలో చేరని వారికి సర్వేల్లో ఎక్కువ మార్కులు చూపిస్తున్నారని కొందరు నేతలు వ్యాఖ్యానించారు. చేరికల పేరుతో పార్టీ బీసీ నేతలకు సీట్లు నిరాకరించిన చోట్ల నామినేటెడ్ పోస్టులు ఇస్తామని చెబుతున్నారని, ఆ పోస్టుల హామీలేవో కొత్తగా చేరే వారికే ఇచ్చి గెలిపించే బాధ్యత వారిపై పెట్టవచ్చుగా అని ఒకరిద్దరు నేతలు వ్యాఖ్యానించినట్లు తెలిసింది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందన్న వాతావరణం వచ్చింది కాబట్టే వారు పార్టీలో చేరుతున్నారని పలువురు బీసీ నేతలు అభిప్రాయపడినట్లు చెబుతున్నారు. పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టివిక్రమార్కలను కూడా కలవాలని నిర్ణయించారు.

### సర్వేల ఆధారంగా ఎన్నికలు జరగవు: యాష్కీ

గతంలో రేవంత్‌రెడ్డి చెప్పిన విధంగా వచ్చే ఎన్నికల్లో ఓబీసీలకు 34 స్థానాలు కేటాయించాల్సిందేనని మధుయాష్కీ గౌడ్ అన్నారు. పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ, ప్రదేశ్ ఎన్నికల కమిటీ సమావేశాల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలన్నారు. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ బలపడడంలో బహుజనుల పాత్రా ఉందన్నారు. వారి పాత్ర లేకుండా ప్రభుత్వ ఏర్పాటు సాధ్యం కాదని వ్యాఖ్యానించారు. సర్వేలపై ఆధారపడి ఎన్నికలు జరగవన్నారు. రాహుల్ గాంధీ చెప్పినట్లు తాము ఎంత శాతం ఉన్నామో తమకు అంత శాతం వాటా అన్నదే తమ నినాదమని పేర్కొన్నారు. సామాజిక సమీకరణలు పాటించినప్పుడే పార్టీకి లాభం జరుగుతుందన్నారు. మరోసారి పార్టీ స్క్రీనింగ్ కమిటీ సమావేశం ఉంటుందని, కేంద్ర ఎన్నికల కమిటీతోనూ ఈ విషయంపై చర్చిస్తామని చెప్పారు. ఉదయ్‌పూర్ డిక్లరేషన్ అమలవుతుందని, అయితే కొన్నిసార్లు మినహాయింపు ఉంటుందని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

# బీ ఫాం నాకే..

- మొదటి పేజి తరువాయి

టికెట్‌పంచాయితీ కొనసాగుతోంది. టికెట్‌పై ఇంకో రెండు రోజుల్లో క్లారిటీ వస్తుందని.. తనకు కాకుండా పల్లా రాజేశ్వర్ రెడ్డికి టికెట్‌ఇస్తామని చెప్తున్నట్టు వస్తున్న వార్తలు నిజం కాదని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి చెప్తున్నారు. ఎమ్మెల్యేగా ఉన్న ముత్తిరెడ్డిని కార్పొరేషన్?పదవికి పరిమితం చేస్తే తాము పార్టీకి అండగా ఉండబోమని ఆయన వర్గీయులు చెప్తున్నారు. ముత్తిరెడ్డితో పాటు పల్లాను కేటీఆర్?పిలిపించి మాట్లాడారు. ఈ భేటీలో టికెట్?దాదాపు పల్లాకే అన్న సంకేతాలు ఇచ్చారు. ముత్తిరెడ్డికి టీఎస్?ఆర్టీసీ చైర్మన్?పదవి ఇవ్వబోతున్నట్టు సమాచారం ఇచ్చారు. అయితే ఈ పదవి తీసుకోవద్దని తన అనుచరులు ఒత్తిడి చేస్తున్నారని ముత్తిరెడ్డి చెప్తున్నారు. భూపాలపల్లిలో గండ్రకు మద్దతిస్తానని ఎమ్మెల్సీ మధుసూదనాచారి చెప్పినా ఆయన కొడుకు మాత్రం నియోజకవర్గంలో తిరుగుతూ తానే పోటీ చేస్తానని చెప్తున్నారు. పటాన్?చెరు టికెట్ ?కోసం నీలం మధు ముదిరాజ్?గట్టి ప్రయత్నాలే చేస్తున్నారు. బీఆర్ఎస్ ముదిరాజ్‌కులానికి ఒక్క టికెట్ కూడా ఇవ్వలేదు కాబట్టి తనకు చాన్స్‌ఇవ్వాలని ఒత్తిడి చేస్తున్నారు. జహీరాబాద్‌లోనూ టికెట్‌పంచాయితీ కంటిన్యూ అవుతోంది. తమకే చాన్స్‌ఇవ్వాలని ఢిల్లీ వసంత్‌తో పాటు ఎర్రోళ్ల శ్రీనివాస్‌ప్రయత్నిస్తూనే ఉన్నారు. వైరా ఎమ్మెల్యే రాములు నాయక్ బీఆర్ఎస్‌లోనే ఉన్నా సహాయ నిరాకరణ కొనసాగిస్తున్నారు.

### కారు దిగేందుకూ రెడీ

మల్కాజిగిరి టికెట్?స్థానికులు, తెలంగాణ ఉద్యమకారులకే ఇవ్వాలని, అల్వాల్?నుంచి లీడర్లను డంప్? చేయొద్దని స్థానిక నాయకులు పట్టుబడుతున్నారు. అసంతృప్తులను పిలిపించి మాట్లాడినా, ఇతర అవకాశాలు కల్పిస్తామని చెప్పినా వాళ్లు ఏమాత్రం వెనక్కి తగ్గడం లేదు. చివరి నిమిషం వరకు వేచి చూసి బీ ఫాం ఇవ్వకపోతే కారు దిగే ప్రయత్నాల్లో చాలా మంది లీడర్లు ఉన్నట్టుగా ప్రచారం జరుగుతోంది. టికెట్?ఇవ్వకపోవడంతో ఇప్పటికే ఎమ్మెల్యే రేఖానాయక్, మాజీ ఎమ్మెల్యేలు వేముల వీరేశం, ఆరేపల్లి మోహన్?బీఆర్ఎస్ పార్టీని వీడారు.

క్యాడర్ కలిసిరావట్లే

కాంగ్రెస్?నుంచి బీఆర్ఎస్?లోకి వచ్చినవారిలో తనకు మాత్రమే టికెట్?నిరాకరించడాన్ని ఎమ్మెల్యే ఆత్రం సక్కు జీర్ణించుకోలేకపోతున్నారు. ఆదిలాబాద్?ఎంపీ టికెట్?ఇస్తామని చెప్తున్నా దానిపై అధికారిక ప్రకటన చేస్తే తప్ప నమ్మలేమని ఆయన వర్గీయులు అంటున్నారు. వేములవాడ టికెట్?చల్మెడ లక్ష్మీనర్సింహారావుకు ఇవ్వడాన్ని ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్?వర్గీయులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. వాళ్లిద్దరి మధ్య సయోధ్య కోసం కేటీఆర్?ప్రయత్నిస్తున్నా.. క్యాడర్?మాత్రం కలిసి రావడం లేదు. నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్?రెడ్డి, మహిళా కమిషన్?చైర్?పర్సన్?సునీతా లక్ష్మారెడ్డితో సోమవారం కేటీఆర్?సమావేశమయ్యే అవకాశముంది. టికెట్?పై మదన్?రెడ్డి తగ్గేది లేదని చెప్తుండగా, తనకే చాన్స్?ఇస్తారని సునీతా లక్ష్మారెడ్డి ధీమాగా ఉన్నారు. ఒకవేళ మదన్?రెడ్డికి టికెట్?ఇవ్వకుంటే ఇండిపెండెంట్?గా పోటీ చేయాలని నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులంతా ఒత్తిడి చేస్తున్నారు.

# డ్రగ్స్ కేసులో మరో దర్శకుడు, రచయిత అరెస్టు

- మొదటి పేజి తరువాయి

వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల హైదరాబాద్, సైబరాబాద్ కమిషనరేట్ల పరిధిలో వెలుగులోకి వచ్చిన డ్రగ్స్ కేసులు టాలీవుడ్‌లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఈ కేసుల్లో పలువురు నిర్మాతలు, యువ దర్శకులు అరెస్టవడం కలకలం రేపుతోంది. ప్రస్తుతం సినీ నటుడు నవదీపను పోలీసులు విచారిస్తుండటం, అతనితో సినీ పరిశ్రమకు చెందిన సెలబ్రిటీలకు ఉన్న లింకులు బయటపడుతుండడం సంచలనంగా మారింది. ఈ కేసులో నిర్మాత వెంటకరత్నా రెడ్డిని అరెస్టు చేసిన పోలీసులు నవదీపతో పాటు డైరెక్టర్ శశాంక్, సినీ పరిశ్రమతో సంబంధాలున్న రవి ఉప్పలపాటి, కలహార్ రెడ్డి సహా 50 మంది నిందితులను గుర్తించారు.

### నవదీప్ లింకులపై ఆరా

నవదీప్ శనివారం నార్కోటిక్ పోలీసుల ముందు విచారణకు హాజరయ్యాడు. సుమారు 6 గంటల పాటు విచారించిన పోలీసులు అతని నుంచి కీలక సమాచారం రాబట్టినట్లు తెలిసింది. అతను టెక్నికల్‌గా పోలీసులకు చిక్కకుండా ఉండేందుకు తన మొబైల్ ఫోన్‌లో డేటాను డిలీట్ చేయడంతో పాటు ఫోన్‌ను ఫార్మేట్ చేసుకుని విచారణకు హాజరైనట్టు తెలిసింది. అయినా పోలీసులు కాల్ రికార్డుల ప్రకారం 81 మంది అనుమానితులతో నవదీపకు లింకులు ఉన్నట్లు గుర్తించారు. వారిలో ఎక్కువగా సినిమా ఇండస్ట్రీకి చెందిన వారితో పాటు పబ్ నిర్వాహకులు, పార్టీలు నిర్వహించే ఆర్గనైజర్లు ఉన్నట్లు తెలిసింది. సుమారు 45 మంది వివరాలను నవదీప్ ద్వారా తెలుసుకున్న పోలీసులు మరో 36 మందిపై దృష్టి సారించారు. వారిలో ఎంతమందికి ఈ డ్రగ్స్ కేసుతో లింకులు ఉన్నాయి? వారికి నవదీపతో ఉన్న సంబంధం ఏంటి? ఎంతమంది పార్టీలకు వచ్చేవారు? ఎంతమంది టాలీవుడ్ సెలబ్రిటీలు ఉన్నారనే అంశాలపై దృష్టి సారించారు. తనను అరెస్టు చేయకుండా ఉండేందుకు నవదీప్ హైకోర్టును ఆశ్రయించడం, దాంతో అతన్ని అరెస్టు చేయొద్దని, నోటీసులు ఇచ్చి విచారించాలని కోర్టు ఆదేశించడం తెలిసిందే.

### కలహార్‌రెడ్డి వద్ద సెలబ్రెటీల గుట్టు!

సినిమా ఇండస్ట్రీతో సంబంధాలున్న కలహార్ రెడ్డి, రవి ఉప్పలపాటితో పాటు పాటు ఓ పబ్ యజమాని సూర్య సోమవారం నార్కోటిక్ బ్యూరో పోలీసుల ఎదుట విచారణకు హాజరుకానున్నారు. కలహార్ రెడ్డి నోరు విప్పితే టాలీవుడ్‌లో చాలామంది సెలబ్రిటీల గుట్టు రట్టయ్యే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు. గతంలో బెంగళూరు డ్రగ్స్ కేసులో అరెస్టయిన కలహార్ రెడ్డికి కన్నడ, తెలుగు సినిమా ఇండస్ట్రీ సెలబ్రిటీలతో పాటు తెలంగాణ రాజకీయ ప్రముఖులకు డ్రగ్స్ కేసుతో సంబంధాలు ఉన్నట్లు గుర్తించారు. అప్పట్లో ఆ విషయం వైరల్‌గా మారింది. మరోసారి డ్రగ్స్ కేసులో కలహార్‌రెడ్డి నిందితుడిగా ఉండటంతో ఇప్పుడు ఎంతమంది పేర్లు వెలుగులోకి వస్తాయో వేచి చూడాలి.

# ఓటర్లకు ఎన్నికల కానుకలు.. యూత్‌కు డ్రైవింగ్ లైసెన్స్‌లు, స్పోర్ట్స్‌కిట్లు

అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్?కు ముందే వీలైనంతమంది ఓటర్లను మచ్చిక చేసుకునేందుకు లీడర్లు రంగంలోకి దిగారు. ఇటీవల ఖరారైన బీఆర్ఎస్? అభ్యర్థులతోపాటు కాంగ్రెస్, బీజేపీలోని కొందరు ఆశావహులు.. రకరకాల కానుకలతో యువ, మహిళా ఓటర్లను తమవైపు తిప్పుకునే పనిలో పడ్డారు. ఏ చిన్న అవకాశాన్ని కూడా వదలడం లేదు. నియోజకవర్గాల్లో యువతకు ఉచితంగా డ్రైవింగ్ ?లైసెన్సులు ఇప్పించడమే గాక, హెల్మెట్లు కూడా అందజేస్తున్నారు. టోర్నమెంట్లు, ఆటల పోటీలు నిర్వహిస్తూ స్పోర్ట్స్?కిట్లు చేతిలో పెడ్తున్నారు.

మహిళలకైతే చీరలు, కుక్కర్లు, కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్నారు. గణేశ్? ఉత్సవాలను వేదికగా చేసుకొని.. కుల, యువజన సంఘాల ఓట్లకు గాలం వేస్తున్నారు. సోషల్? మీడియాలో యాక్టివ్?గా ఉన్నవాళ్లకు సెల్?ఫోన్లు, ట్యాబ్?లు, ఈజీఎస్? కూలీలకు లంచ్? బాక్సులు, వాటర్? బాటిళ్లు.. ఇలా ఒక్కో వర్గాన్ని ఒక్కో రకమైన కానుకలతో ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు.

### మేళాలు పెట్టి మరీ..!

రాష్ట్రవ్యాప్తంగా అనేక నియోజకవర్గాల్లో యువ?ఓటర్లను ఆకట్టుకునేందుకు మంత్రులు, ఎమ్మెల్యేలు ఫ్రీ డ్రైవింగ్? లైసెన్స్? మేళాలు నిర్వహిస్తున్నారు. మొట్టమొదట ఖమ్మంలో మంత్రి పువ్వాడ అజయ్ తన 'పువ్వాడ ఫౌండేషన్' ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించగా.. మిగిలిన మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా అదే బాటపట్టారు. మంత్రి అజయ్?గడిచిన రెండు నెలల్లో సుమారు 5 వేల మంది యువతీయువకులకు ఫ్రీగా డ్రైవింగ్? లైసెన్సులు అందించారు. ఆ తర్వాత మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్?రెడ్డి తన క్యాంప్? ఆఫీసు కేంద్రంగా పదుల సంఖ్యలో డ్రైవింగ్ లైసెన్స్ మేళాలు నిర్వహించి, ఏకంగా14 వేల మందికి ఫ్రీగా లైసెన్స్?లు ఇప్పించారు.
భువనగిరి, ఆలేరు ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్?రెడ్డి, గొంగిడి సునీత కూడా ఒక్కొక్కరు 10 వేల మందికి తగ్గకుండా యువతకు డ్రైవింగ్? లైసెన్సులు అందజేశారు. గద్వాలలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ రెండు నెలలుగా పోటాపోటీగా ఫ్రీ డ్రైవింగ్ ?లైసెన్స్? మేళాలు కొనసాగిస్తున్నారు. సిద్దిపేట, దుబ్బాక, గజ్వేల్, హుస్నాబాద్ నియోజకవర్గాల పరిధిలోని ప్రజాప్రతినిధులు ఇప్పటికే 20 వేల మంది యువతకు లర్నింగ్? లైసెన్స్?ల కోసం దగ్గరుండి అప్లై చేయించారు. దుబ్బాకలో లర్నర్స్? లైసెన్స్? రిజిస్ట్రేషన్లకు అప్లికేషన్లు స్వీకరించడంలో బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావు, బీఆర్ఎస్ ఎంపీ, అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి పోటీపడ్తున్నారు. ఇక సూర్యాపేట నియోజకవర్గంలో మంత్రి జగదీశ్ రెడ్డి ఊరూరా స్పోర్ట్స్‌కిట్లు పంచుతున్నారు. నెల కింద 'జగదీశన్న కప్' పేరుతో ఆటల పోటీలు నిర్వహించారు. ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు తన ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏజెన్సీలోని యూత్‌కు క్రికెట్, వాలీబాల్ కిట్లు పంపిణీ చేస్తున్నారు. మహబూబాబాద్‌బీఆర్ఎస్‌ఎమ్మెల్యే బానోతు శంకర్?నాయక్ యువతకు ఉచిత డ్రైవింగ్ లైసెన్సులు ఇస్తుండగా.. కాంగ్రెస్‌నుంచి పాలకుర్తి టికెట్ ఆశిస్తున్న ఎన్ఆర్ఐ అనుమాండ్ల ఝాన్సీరెడ్డి ఇప్పటికే టెట్ అభ్యర్థులకు ఫ్రీగా స్టడీ మెటీరియల్ అందించారు. జనగామ ఎమ్మెల్యే ము త్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఇప్పటివరకు 6 వేల మందికి ఉచితంగా డ్రైవింగ్ లైసెన్సులు ఇప్పించారు. డోర్నకల్ నుంచి కాంగ్రెస్ టికెట్‌ఆశిస్తున్న కిసాన్ పరివార్ సంస్థ అధినేత నానవత్ భూ పాల్‌నాయక్‌ఇటీవల మరిపెడలో ఆత్మీయ సమ్మేళనం నిర్వ హించి మండలాల కోఆర్డినేటర్లకు స్మార్ట్‌ఫోన్లు, ట్యాబ్‌లు అందజేశారు.

గణేశ్‌మండపాలకు కరెంటు బిల్లులు కడ్తున్నరు

వాడవాడలా గణేశ్ మండపాలకు ఇప్పటికే ఉచితంగా విగ్రహాలు, ఖర్చులకు పైసలు ఇచ్చిన నేతలు.. ఓ అడుగు ముందుకేసి కరెంట్? బిల్లులు కూడా కడ్తున్నారు. కరీంనగర్ నియోజకవర్గంలోని వినాయక మండపాలకు మంత్రి గంగుల కమలాకర్ తన సొంత నిధులతో రూ. 4 లక్షల కరెంట్?బిల్లు చెల్లించారు. ఇల్లెందు ఎమ్మెల్యే బానోతు హరిప్రియ ఇల్లెందు టౌన్?లోని 45 వినాయక మండపాలకు కరెంట్?బిల్లులు చెల్లించేందుకు ముందుకు వచ్చారు. ఇందుకు సంబంధించి ఆదివారం విద్యుత్?అధికారులకు రూ. 50 వేలు అందజేశారు. ఇదీగాక రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండపాల వద్ద అభ్యర్థులే అన్నదానాలు చేయిస్తున్నారు.
ఆదివారం ఉమ్మడి నల్గొండ జిల్లా కోదాడలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే పద్మావతి, భువనగిరిలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్?రెడ్డి తదితరులు పాల్గొని భక్తులకు వడ్డించారు. హైదరాబాద్? సిటీలోనూ ఎమ్మెల్యేలు ఇదే తరహాలో ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి సొంత ఖర్చుతో నియోజకవర్గంలోని అంగన్ వాడీ కేంద్రాలు, ప్రభుత్వ బడుల్లో స్టూడెంట్లకు స్టీల్ ప్లేట్లు, గ్లాసులు అందజేస్తున్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఇటీవల ఉపాధి హామీ కూలీలకు వాటర్ ఫ్లాస్కులు పంపిణీ చేశారు.

### కుట్టుమిషన్లు, గోడ గడియారాల పంపిణీ

మంచిర్యాల నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్సీ, ఏఐసీసీ మెంబర్ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు తన తండ్రి రఘుపతిరావు ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్నారు. ఆదిలాబాద్ కు చెందిన కాంగ్రెస్ నేత కంది శ్రీనివాస్ రెడ్డి 'కంది ఫౌండేషన్' పేరుతో నెలరోజులుగా మహిళలకు ప్రెజర్?కుక్కర్లు పంపిణీ చేస్తున్నారు. నియోజకవర్గంలోని ప్రతి ఊరిలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. మంత్రి ఇంద్రకరణ్?రెడ్డి ఇటీవల నిర్మల్?లో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా ముస్లిం మహిళలకు 300 కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. జగిత్యాలలో మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యేలు సంజయ్ కుమార్, విద్యాసాగర్ రావు, సుంకె రవి శంకర్ ఇటీవల 400 మంది మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్లు అందజేశారు. మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కూడా ఇలాగే కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి మహిళా సంఘాలతో మీటింగులు పెట్టి ఛత్రీలు, బ్యాగులు, టీ షర్టులు పంపిణీ చేస్తున్నారు. సూర్యాపేట నియోజకవర్గంలో మంత్రి జగదీశ్ రెడ్డి మహిళలకు చీరలు, గోడ గడియారాలు, ప్రైజ్ మనీ అందజేశారు. 215 మందికి రూ. 50 లక్షలతో జ్యూట్?మిషన్లు ఇచ్చారు. కానుకల పంపిణీలో పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్?రావు దూసుకుపోతున్నారు.

# "మీ ప్రాణాలు జాగ్రత్త"..

- మొదటి పేజి తరువాయి

భారత్ కూడా దెబ్బకు దెబ్బ అన్నట్లుగా కెనడియన్ దౌత్యవేత్తను బహిష్కరించింది. ఇదిలా ఉంటే హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య తర్వాత పలువురు సిక్కు వేర్పాటువాదులు సైలెంట్ అయ్యారు. గురుపత్వంత్ సింగ్ పన్నూ లాంటి వారు కొన్ని నెలలుగా కనిపించలేదు. ఇదిలా ఉంటే ఈ హత్య తర్వాత కెనడా ఇంటెలిజెన్స్ ఏజెన్సీ 'ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్(ఎఫ్‌బీఐ) అమెరికాలోని ఖలిస్తానీ వేర్పాటువాదులకు హెచ్చరికలు జారీ చేసిందని ది ఇంటర్‌సెప్ట్ ఓ నివేదికలో పేర్కొంది. అమెరికాలోని పలువురు ఖలిస్తానీ వేర్పాటువాదుల ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉందని ఎఫ్బీఐ చెప్పింది. నిషేధిత ఖలిస్తాన టైగర్ ఫోర్స్(కేటీఎఫ్) చీఫ్ నిజ్జర్ జూన్ 18న కాల్చి వేయబడ్డాడు. గురుద్వారాలో ప్రార్థనలు ముగించుకుని బయటకు వచ్చిన సమయంలో గుర్తు తెలియని వ్యక్తుల కాల్చి చంపారు. ఈ ఘటన తర్వాత అమెరికన్ సిక్కు కాకస్ కమిటీ కోఆర్డినేటర్ ప్రీత్ పాల్ సింగ్ ది ఇంటర్‌సెప్ట్ తో మాట్లాడుతూ.. కాలిఫోర్నియాలోని మరో ఇద్దరు సిక్కు అమెరికన్లకు నిజ్జర్ హత్య తర్వాత ఎఫ్బీఐ నుంచి ఫోన్ కాల్స్ వచ్చాయని వెల్లడించారు. జూన్ చివర్లో ఇద్దరు ఎఫ్బీఐ ప్రత్యేక ఏజెంట్లు నన్ను కలిశారని, నా ప్రాణాలకు ప్రమాదం ఉందని సమాచారం ఇచ్చారని ప్రీత్ పాల్ సింగ్ చెప్పారు. అయితే ఈ ముప్పు ఎక్కడి నుంచి వస్తుందో అని ప్రత్యేకంగా చెప్పలేదు కానీ, జాగ్రత్తగా ఉండాలని సూచించారని వెల్లడించారు. నిజ్జర్ హత్యకు ముందే కెనడియన్ ఇంటెలిజెన్స్ అధికారులు జూన్ నెలలో ఖలిస్తానీ ఎలిమెంట్స్ ని హెచ్చరించినలట్లు బ్రిటీష్ కొలంబియా గురుద్వారాస్ కౌన్సిల్ ప్రతినిధి మోనీందర్ సింగ్ చెప్పారు. మా ప్రాణాలకు ప్రమాదం ఉందని మాత్రమే చెప్పారని, భారత ఇంటెలిజెన్స్ నుంచి వచ్చిందని వారు చెప్పలేదని, ప్రమాదం ఎక్కడి నుంచి వస్తుందో అనే సమాచారం ఇవ్వలేదని మోనీందర్ సింగ్ వెల్లడించారు. రాయలో కెనడియన్ మౌంటెడ్ పోలీస్ ఏజెంట్లు నిజ్జర్ ను గుర్తించి అతని ప్రాణాలకు ప్రమాదం ఉందని హెచ్చరించినట్లు తెలుస్తోంది.

# ద్వంద్వ ప్రమాణాల ప్రపంచం

- మొదటి పేజి తరువాయి

ఆధిపత్య స్థానాల్లో ఉన్న దేశాలు మార్పును ప్రతిఘటిస్తున్నాయన్నారు. భద్రతా మండలిలో ఇలాంటి తీరును ఎక్కువగా గమనిస్తుంటామన్నారు. ఆర్థిక ఆధిపత్యం కలిగినవారు తమ ఉత్పత్తి సామర్థ్యాలను ఉపయోగించుకుంటారని, సంస్థాగత లేదా చారిత్రక ప్రభావం ఉన్నవారు ఆ సామర్థ్యాలను ఆయుధాలుగా మార్చుకుంటున్నారన్నారు. వారు సరైన విషయాలే చెబుతారు కానీ, వాస్తవమేమంటే ఇది ద్వంద్వ ప్రమాణాల ప్రపంచమన్నారు. ఇందుకు కోవిడ్ మంచి నిదర్శనమన్నారు. సంపూర్ణ పరివర్తన కోసం అంతర్జాతీయ వ్యవస్థ పై గ్లోబల్ సౌత్ మరింత ఒత్తిడిని తెస్తోందన్నారు. కానీ గ్లోబల్ నార్త్, అలాగే మరిన్ని దేశాలు అడ్డుకుంటున్నాయన్నారు. సాంస్కృతిక బ్యాలెన్స్ అంటే వైవిధ్యాన్ని గుర్తించడం, గౌరవించడమే కాదని, ఇతర సంస్కృతులను, సంప్రదాయాలకు తగిన గౌరవం కూడా ఇవ్వాలన్నారు. కాగా, గ్లోబల్ నార్త్ అనే పదాన్ని అభివృద్ధి చెందిన దేశాలకు, గ్లోబల్ సౌత్ అనే పదాన్ని అభివృద్ధి చెందుతోన్న, అభివృద్ధి చెందని దేశాలకు ఉపయోగిస్తారు.

# వేగం, ప్రగతి చెట్టపట్టాల్!

- మొదటి పేజి తరువాయి

మోదీ విమర్శించారు. వందేభారత్ రైళ్లకు ఆదరణ బాగా పెరుగుతోందని.. ఇప్పటికి 1.11 కోట్ల మంది ప్రయాణికులు వాటిలో ప్రయాణించారని తెలిపారు. ప్రస్తుతం 25 వందేభారత్ రైళ్లు నడుస్తుండగా.. ఇప్పుడు మరో 9 అందుబాటులోకి వచ్చాయన్నారు. ఈ రైళ్లు దేశం మొత్తాన్నీ అనుసంధానించే రోజుఎంతో దూరంలో లేదన్నారు.

ఆధునిక వసతులతో కొత్త వందేభారత్‌లు

ఇప్పటివరకు నడుస్తున్న వందేభారత్ రైళ్లలో సదుపాయాల కొరతకు సంబంధించి ప్రయాణికుల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకున్న రైల్వే శాఖ.. కొత్తగా ప్రవేశపెట్టిన 9 రైళ్లలో అధునాతన సౌకర్యాలు కల్పించింది. సీట్లు సౌకర్యవంతంగా 19.37 డిగ్రీల వరకు వెనక్కి వాలి ఉండడం.. మరిం త మెత్తటి కుషన్లు, టాయ్‌లెట్లలో మరింత లోతుగా వాష్ బేసిన్లు, ఎగ్జిక్యూటివ్ క్లాస్ బోగీలో సీట్ల రంగు ఎరుపు నుంచి నీలం రంగుకు మార్పు, వాటికి మేగజైన్ బ్యాగులు, సీట్ల కింద మొబైల్ చార్జింగ్ పాయింట్ల మెరుగుదల, టాయ్‌లెట్లలో 2.5 వాట్ల దీపాలు వంటి వసతులు కొత్తగా కల్పించారు.

### విజయవాడ-చెన్నై వందేభారత్ రైలు ప్రారంభం

విజయవాడ-చెన్నై వందేభారత్ సూపర్ ఎక్స్ ప్రెసను ప్రధాని ఆదివారం వర్చువల్‌గా పచ్చజెండా ఊపి ప్రారంభించారు. విజయవాడ రైల్వేస్టేషన్‌లో జరిగిన ప్రారంభ కార్యక్రమంలో కేంద్ర కుటుంబ, ఆరోగ్య సంక్షేమ శాఖ సహాయ మంత్రి భారతీ ప్రవీణ్ పవార్, విజయవాడ ఎంపీ కేశినేని నాని, మేయర్ రాయన భాగ్యలక్ష్మి, విజయవాడ డివిజన్ రైల్వే మేనేజర్ నరేంద్ర పాటిల్, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు పాల్గొన్నారు. మంత్రి భారతి మాట్లాడుతూ.. స్వదేశీ సెమీ హైస్పీడ్ వందేభారత్ రైలులో ఇప్పటికి కోటి మంది ప్రయాణించారని.. ఈ రైలు దేశానికి గర్వకారణమని తెలిపారు.

### 9 రైళ్ల మార్గాలివే..

ఉదయ్‌పూర్-జైపూర్ (రాజస్థాన్), తిరునల్వేలి-మదురై-చెన్నై (తమిళనాడు), హైదరాబాద్-బెంగళూరు (తెలంగాణ, కర్ణాటక), విజయవాడ-చెన్నై (వయా రేణిగుంట-ఆంధ్రప్రదేశ్, తమిళనాడు), పట్నా-హౌరా (బిహార్, బెంగాల్), రాంచీ-హౌరా (జార?ండ్, బెంగాల్), కాసరగోడ్-తిరువనంతపురం (కేరళ), రూర్కెలా-భువనేశ్వర్-పూరి (ఒడిసా), జామ్‌నగర్-అహ్మదాబాద్ (గుజరాత్). ఇందులో కాసరగోడ్-తిరువనంతపురం రైలు ఆరంజ్ రంగు లో ఉంటుంది. దీనికి అత్యధిక డిమాండ్ ఉండడం గమనార్హం.

# నూతన ఆర్థిక కారిడార్.. ప్రపంచ విపణికి ఆధారం!

- మొదటి పేజి తరువాయి

ఆకాశవాణిలో 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. శతాబ్దాల క్రితం భారత్ అగ్రగామి దేశంగా, గొప్ప వాణిజ్య శక్తిగా ఉన్న కాలంలో 'సిల్క్ రూట్' ఉండేదని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో భారత్-పశ్చిమాసియా-ఐరోపా ఆర్థిక కారిడార్ ఏర్పాటును భారత్ సూచించిందన్నారు. మన దేశం సాధించిన 2 అంశాలపై ఇటీవలికాలంలో తనకు లెక్కలేనన్ని లేఖలు అందాయని..అందులో ఒకటి చంద్రయాన్-3పై కాగా.. రెండోది ఢిల్లీలో నిర్వహించిన జి-20 శిఖరాగ్ర సదస్సు విజయమని చెప్పారు. 'చంద్రయాన్-3 మహాక్విజ్' నిర్వహిస్తున్నారని, 'మైగవ్' పోర్టల్‌లో నిర్వహిస్తున్న ఈ క్విజ్‌లో ఇప్పటికే 16 లక్షల మంది పాలుపంచుకున్నారని తెలిపారు. జీ20లో ఆఫ్రికా యూనియన్‌ను సభ్యదేశంగా చేర్పించడంలో మనం విజయం సాధించామని.. ఇందుకు భారత నాయకత్వాన్ని ప్రపంచం అభినందిస్తోందని చెప్పారు. సదస్సు సమయంలో లక్ష మందికి పైగా విదేశీయులు వచ్చారని చెప్పారు. దీని వేదిక 'భారత్ మండపం'.. ఓ సెలబ్రిటీగా మా రిందన్నారు. 'జీ20 కూటమికి భారత్ సారథ్యం వహించిన ఏడాది పొడవునా దేశవ్యాప్తంగా అన్ని విశ్వవిద్యాలయాల్లో అనేక కార్యక్రమాలు జరిగాయి. ఈ కోవలో ఇప్పుడు ఢిల్లీలో 'జీ20 యూనివర్సిటీ కనెక్ట్ ప్రోగ్రాం' జరగనుంది. 26న జరిగే ఈ కార్యక్రమాన్ని అందరూ వీక్షించండి'అని వెల్లడించారు. గాంధీ జయంతి సందర్భంగా వివిధ కేంద్ర ప్రభుత్వ శాఖలు 'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్రమం చేపట్టడంపై సంతృప్తి వ్యక్తంచేశారు. కాగా పండుగ సీజన్ వచ్చేస్తోందని.. 'వోకల్ ఫర్ లోకల్' నినాదాన్ని ప్రజలు గుర్తుపెట్టుకోవాలని మోదీ కోరారు. 'మేకిన్ ఇండియా ఉత్పత్తులనే కొనండి. మేడిన్ ఇండియా వస్తువులనే బహుమతులుగా ఇవ్వండి. దీనివల్ల మన కార్మికులు, కూలీలు, కళాకారులు, చేతివృత్తులవారు నేరుగా ప్రయోజనం పొందుతారు' అని తెలిపారు.

# ఆరు పథకాలతో ప్రచారం చేస్తున్న సాంబయ్య.



**గూడూరు మహబూబాబాద్ శుభ తెలంగాణ :**
సోనియాగాంధీ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఆరు పథకాలు గ్యారెంటీ అని చెప్పినా అమ్మ సోనియమ్మ కృతజ్ఞత అభినందనలు తెలుపుతూ ఆరు పథకాలను ప్రజల్లోకి ప్రవేశపెట్టేందుకు ఊరురా తిరుగుతూ ప్రజల మంచితనంతో మహబూబాబాద్ నియోజకవర్గ ఆశావాహుల పేర్లలో రాయపురం సాంబయ్య అనే నా పేరు ఉండడం కూడా కాంగ్రెస్ పార్టీ నా మీద ఉంచుకున్న నమ్మకంతో ఈరోజు ప్రజలే దేవుళ్ళు అని వారితోనే స్నేహభావంతో కలిసిమెలిసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి నా వంతు కృషి చేస్తానని గూడూరు మండల కేంద్రంలోని ప్రతి షాపులు తిరుగుతూ ఆరు పథకాలను ప్రచారంలో భాగం చేసుకొని వారితో కార్యకర్తలు వెంబడి వేసుకొని ముందుకు సాగుతున్నానని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకుల వారి వంతు సహాయ సహకారాలు నాకు ఎల్లప్పుడూ ఉండాలని రాయపురం సాంబయ్య తెలియపరచడం జరిగింది. ఈ ఆరు పథకాలు గ్యారెంటీగా సోనియాగాంధీ ఎందుకన్నాదంటే ప్రతి మనిషికి ఆరు పథకాలు ముఖ్యమని ఈ పథకాలను రాత్రింబవలు కలియ తిరుగుతూ మండలాలలో, జిల్లాలలో కూడా ప్రజలందరికీ అర్థమయ్యే రీతిగా నా వంతు కృషి చేస్తానని సాంబయ్య తెలియజేశారు. ఈ ప్రచారంలో పొడిశెట్టి సురేష్,శ్రీను, ప్రశాంత్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామాల అబివృద్ధికి కెసిఆర్ పెద్దపీట

- తులేకలాన్ లో 92 లక్షల అభివృద్ధి పనులు
- ప్రారంభించిన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం,శుభ తెలంగాణ :**కేసీఆర్ ప్రభుత్వంలో గ్రామాలకు పెద్ద పీట వేస్తున్నారు అని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు.ఇబ్రహింపట్నం మండలంలో తులేకలాన్ గ్రామంలో 92 లక్షలతో జై భీమ్ కమిటీ హాల్,రెడ్డి కమిటీ హాల్, డ్వాక్రా భవనం గ్రామంలో రోడ్,డ్రైనేజీ వివిధ అదివృద్ధి పనులను ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి,రాష్ట్ర పోలీస్ శాఖ అదనపు డిజిపి బత్తుల శివధర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బీఆర్ఎస్ ప్రభుత్వ అయంలోనే గ్రామాలు అభివృద్ధి పథంలో ముందంజలో ఉన్నాయని చెప్పారు.సీఎం కెసిఆర్ హయంలో చిన్న చిన్న గ్రామాలను కూడా గ్రామపంచాయతీలుగా మార్చి అభివృద్ధి విషయంలో ఎంతగానో కృషి చేస్తున్నారు.శివధర్ రెడ్డి యువజన సంఘంగానికి 180 గజాలు ఇవ్వడం సంతోషకరమైన విషయం అన్నారు. ఇబ్రహీంపట్నం నుండి కప్పడ్,తులేకలాన్ మీదిగా గున్ గల్ వరకు రోడ్ విస్తీర్ణం కొరకు 23 కోట్లు నిధులను విడుదల చేస్తామని అన్నారు. మహిళల కొరకు ఖాళి స్థలం ఉంటే డ్వాక్రా భవనానికి మరో 10 లక్షలు మంజూరు చేస్తాం,అలాగే గ్రామ అభివృద్ధి కొరకు నిధులు నిధులకు కేటాయిస్తాం. తులేకలాన్ నుండి ధర్మాన్నగూడ వరకు బీటు రోడ్డుకు కూడా నిధులు మంజూరు చేస్తాం అని తెలిపారు.డిజిపి బత్తుల శివధర్ రెడ్డి మాట్లాడుతూ.. సత్తు వెంకట్ రెడ్డి అడిగినట్టుగా వైకుంతధానానికి షెడ్డు, గ్రంథాలయానికి కొరకు తన గ్రామానికీ తన వంతు కృషి చేస్తామని అన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మన్ సత్తు వేంకటరమణరెడ్డి, యంపిపి కృపేష్, సర్పంచ్ చిలుకల యాదగిరి, యంపిటిసి నాగటి నాగలక్ష్మి,వార్డ్ మెంబర్స్ పంబలి నాగేష్, కోర్వి రామకృష్ణ,మండల పార్టీ అధ్యక్షుడు చిలుకల బుగ్గరాములు, అంబేద్కర్ యూత్ అధ్యక్షులు మక్కపల్లి బాలరాజు, ఉపాధ్యక్షుడు కొర్వి మధు,పార్టీ నాయకులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సురక్ష సేవా సంఘం, ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి సంయుక్త అద్వర్యంలో మహిళ శస్త్ర చికిత్సకు ఆర్థిక సహాయం..



**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :**పఠాన్ చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేతులు మీదుగా పది వేల రూపాయల చెక్కును సంగారెడ్డి జిల్లా రామ చంద్రాపురం బాంబే కాలనీ కి చెందిన బిజిలి అర్చన చాలా పేద కుటుంబానికి చెందిన వారు. తన భర్త విజయ్ ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు.. అర్చన కు గర్భసంచి శస్త్ర చికిత్స నిమిత్తము సురక్ష సేవా సంఘం కు విజ్ఞాపణ చేయగా... ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి సహకారంతో ...స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేతులు మీదుగా 10,000 రూపాయల చెక్కు ను బాధితురాలు అర్చన కు అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సురక్ష సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కిక్కర గోపీ శంకర్ యాదవ్, సురక్ష సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఎం. హారతి, సభ్యులు సింగులూరి దిలీప్ పాల్గొన్నారు.

# గణేష్ మండపం వద్ద కూచిపూడి నృత్య ప్రదర్శన

- శశాంక్ ఎంక్లేవ్ కాలనీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తోట నరేష్ పటేల్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు
- గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కూచిపూడి నృత్యాన్ని సాయి జ్యోతి డాన్స్ అకాడమీ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు
- ముఖ్య అతిదిగా విచ్చేసిన మదర్ హెల్పింగ్ అండ్ ఆర్గనైజేషన్ చైర్మన్, మేడ్చల్ జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గాలి సంపత్ యాదవ్



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శుభ తెలంగాణ :**మేడ్చల్ జిల్లా దమ్మాయిగూడ మున్సిపాలిటీ, శశాంక్ ఎంక్లేవ్ కాలనీ అసోషియేషన్ ప్రధాన కార్యదర్శి తోట నరేష్ పటేల్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన కూచిపూడి నృత్యాన్ని గణేష్ మండపం దగ్గర సాయి జ్యోతి డాన్స్ అకాడమీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కూచిపూడి నృత్య కళా ప్రదర్శనలో ప్రతిభను కనబరిచిన విద్యార్థిని చిన్నారులను ప్రోత్సహించడానికి శశాంక్ ఎంక్లేవ్ అసోసియేషన్ వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మథర్ హెల్పింగ్ హ్యాండ్ ఆర్గనైజేషన్ ఛైర్మెన్, మేడ్చల్ జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధికారప్రతినిధి గాలి సంపత్ యాదవ్ పాల్గొని చిన్నారులకు మెమెంటోలను, బహుకరించడం జరిగింది.ఈ సందర్బంగా గాలి సంపత్ యాదవ్ మాట్లాడుతూ సకల విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులు మీ అందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, మీరు చేసే ప్రతి కార్యంలో విజయం సిద్ధించాలని ఆశిస్తూ శశాంక్ కాలనీ వాసులకు,మేడ్చల్ నియోజకవర్గ ప్రజలందరికి మరియు రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. హిందూవుల మొదటి పూజలో భాగంగా ఘనంగా ప్రతీ సంవత్సరం నిర్వహించే వినాయక చవితిని ప్రతీ ఒక్కరు అంగరంగ వైభావంగా జరుపుకోవడం మన భారత దేశ హిందూ దేవుళ్లను పూజించడం మన దేశ సాంస్కృతిక సంప్రదాయాలను తెలియపరుస్తూ చిన్నారి బాలికలు కూచిపూడి నృత్యాలు చేస్తూ, భజనలతో, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించి నిమజ్జనం చేసే నా హిందూ బందు మిత్రులందరికీ హృదయ పూర్వక ధన్యవాదములు తెలియజేసారు. మట్టి గణపతినే పూజిద్దాం! పర్యావరణాన్ని కాపాడుదాం!!అనీ ప్రతిఒక్కరికి తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమములో కాలనీ ప్రెసిడెంట్ వెంకట రామయ్య శ్రీనాథ్ శర్మ, సుధీర్ శర్మ ,జ్యోతి శర్మ, వెంకటేశ్వర్లు,సత్యనారాయణ, శ్రీధర్ ఒర్సు రాములు,కార్తీక్ గౌడ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# సాయి నగర్ లో ఘనంగా వినాయక చవితి వేడుకలు




**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :** తొర్రూరు డివిజన్ కేంద్రంలోని సాయి నగర్ లో వినాయక చవితి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు. పట్టణంలోని సాయి నగర్ రాజా యూత్ ఆధ్వర్యంలో శివ పార్వతుల సమేత వినాయక ప్రతిమను ప్రతిష్ఠించి మనసారా ఆరాధించారు. మహారాష్ట్రలోని నాగపూర్ కళాకారులచే కేదారి నాథ్ సెట్ వేయించి అందులో బొజ్జ గణపయ్యను ప్రతిష్టించారు.
ఉత్తరాఖండ్ లో కొలువైన కేదారినాథ్ ఆలయాన్ని

## ఆకట్టుకుంటున్న కేదారి నాథ్ సెట్

దర్శించేందుకు స్థానికులకు అవకాశం ఉండకపోవడంతో ఆ మాదిరి సెట్ ను ఏర్పాటు చేసి ఆ ఆలయాన్ని దర్శించిన అనుభూతిని కలగ చేస్తున్నారు.
సాయి నగర్ రాజా యూత్ ఆధ్వర్యంలో గత 21 ఏళ్లుగా వినాయక చవితి వేడుకలు వైభవంగా నిర్వహిస్తున్నారు.
భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజాది క్రతువులు నిర్వహిస్తున్నారు.
వినాయక మండపం వద్ద నిత్యం వివిధ సాంస్కతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.
భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాలను చేపడుతున్నారు.
ఈ ప్రాంత ప్రజలకు అన్ని రకాల విఘ్నాలు తొలగి విజయం సాధించాలని వినాయక చవితి వేడుకలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# బాల్నే కుమార్ విమల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం



**శుభ తెలంగాణ :**జనగామ జిల్లా కొడకండ్ల మండలం రామవరం గ్రామంలో యువజన కాంగ్రెస్ నాయకుడు బాల్నకుమార్ గౌడ్ విమల ఆధ్వర్యంలో 11వ వార్షిక ఉత్సవ గణపతి ఉత్సవాల సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది, గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు,

# గ్రూప్ పరీక్ష రద్దు ముమ్మాటికీ ప్రభుత్వ నిర్లక్ష్యమే

## నేషనల్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు మంగళ పెల్లి హుస్సేన్



**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :** మహబూబాబాద్ జిల్లా అడ్మినిస్ట్రేషన్ ఆఫీసులో ఈరోజు జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా సంఘం అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్ స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి నిరుద్యోగుల పరిస్థితి అద్వానంగా తయారైందని అన్నారు, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏ ఒక్క పరీక్షను సక్రమంగా నిర్వహించలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు గతంలో, పేపర్ లీకేజీ వంటివి ఎన్నో విద్యార్థుల జీవితాలతో చెలగాటాలు ఆడుతున్నారని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించడం జరిగింది, కోటి ఆశలతో ఎదురుచూస్తున్న నిరుద్యోగులు ఆశలు హరి ఆశలు చేస్తున్నారని అన్నారు, నిరుద్యోగులు తమ దగ్గర ఉన్న భూములు బంగారము అన్ని తాకట్టు పెట్టుకుని హైదరాబాదులో కోచింగ్ సెంటర్ల చుట్టూ విద్యార్థిని విద్యార్థులు తిరుగుతూ సమయాన్ని కేటాయిస్తున్నారని, అని అన్నారు వారి కుటుంబ సభ్యులు ఎన్నో ఆశలతో ఉద్యోగం సాధిస్తారని ఎదురుచూస్తున్న తల్లిదండ్రుల పరిస్థితి ఇప్పుడు ఎలా ఉంటదో ఒకసారి ప్రభుత్వం గమనించాలని అన్నారు, ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ తీసుకొని ప్రతి ఒక ఎగ్జాం నీ పకడ్బందీగా నిర్వహించాలని కోరారు, లేనిపక్షంలో విద్యార్థిని విద్యార్థులతో శాంతియుతంగా ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరిక జారీ చేశారు,

# జన సేన సభ్యత్వాల కిట్ల పంపిణీ



**పాలకుర్తి నియోజక వర్గ ఇన్చార్జి వెల్తూరి నగేష్**
**శుభ తెలంగాణ :**
తొర్రూర్ డివిజన్ కేంద్రం లో ని విశ్రాంతి భవనం లో జన సేన పార్టీ సభ్యత్వాల కిట్ల పంపిణీ పాలకుర్తి నియోజక వర్గ ఇన్చార్జి వెల్తూరి నగేష్ ఆధ్వర్యం లో సభ్యత్వం తీసుకున్న వారికి ఐడి కార్డు,పవన్ కళ్యాణ్ మనో గతం పుస్తకం,జనసేన డైరీ,పార్టీ గుర్తు గాజు గ్లాసు అంద జేసి,సభ్యత్వం తీసుకోవడం వలన లభించే ఇన్సూరెన్స్ ప్రయోజనాలు, జన సేన సభ్యత్వం తీసుకోవడం వలన జన సైనికుని కి ప్రమాదం జరిగినప్పుడు యాబై వేలరూపాయలు50,000 లు ఆర్థిక సాయం అంద జేసిన విషయాల గురించి తెలిపారు.
మండల అధ్యక్షులు కొండ్లె ఉమేష్ మాట్లాడుతూ.,ప్రజల సమస్యలే ప్రధాన ఎజెండగా తీసుకొని ప్రజల సమస్యల ను అధికారుల దృష్టి కి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారమయ్యేటట్లు చేయడమే జన సేన లక్ష్యమని, ప్రజల కు కష్టం వస్తే జన సేన ఉందనే భరోసా కల్పిస్తామని తెలిపారు.కార్యక్రమం లో సలహాదారులు,సీనియర్ నాయకులు రేగురి సాయికిరణ్, డివిజన్ జనరల్ సెక్రెటరీ చింతల మధు,డివిజన్ ఉపాధ్యక్షులు జలకం శివకుమార్,గాడిపెల్లి సంతోష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆకారపు సురేష్,చింతల సందీప్ , ఈదునూరి సతీష్,మండల జనరల్ సెక్రెటరీ జక్కుల శంకర్ ప్రసాద్,మండల ఉపాధ్యక్షులు పొరండ్ల సందీప్,గట్ల సతీష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ లు కుంభం మహేష్,రావుల హరిప్రసాద్, చీకటి అనిల్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ఈదునూరి నూరి మహేష్,ఈదునూరి సతీష్, పెద్ద వంగర మండల అధ్యక్షులు కసిర బోయిన రాజశేఖర్, ఉపాధ్యక్షులు గద్దల అశోక్, జనసైనికులు,తదితరులు,పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్, చిట్యాల గడ్డ లలో అన్నదానాలు.





**(శుభ తెలంగాణ :**వినాయకుని నవరాత్రి ఉత్సవాలలో ఆదివారం రోజున ఐదో రోజుకు చేరుకోవడంతో గూడూర్ పోలీస్ స్టేషన్లో సిఐ పనిధర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింద. ప్రజలంతా బాగుండాలని పాడిపంటలతో సుఖసంతోషాలతో ఎలాంటి చెడు అలవాటులకు బానిస కాకుండా ప్రజలు కొరకు పాటుపడే పోలీసులు గూడూరు పోలీస్ స్టేషన్లో వినాయకుని విగ్రహాన్ని ఏర్పాటు చేసి అన్నదాన కార్యక్రమాలు చేయడం వల్ల మండలం కేంద్రంలో ఉన్న గ్రామ ప్రజలు గూడూరు పోలీసులు ప్రజలకు రక్షణ కల్పించే పోలీసులే ఊరు ప్రజల కోసం పూజలు చేసి అన్నదాన కార్యక్రమాలు చేపట్టడంతో ప్రజలు సంతోషించి పోలీసులు కూడా బాగుండాలని ఆ దేవుని కోరుకోవడం జరిగింది. అదేవిధంగా చిట్యాల గడ్డ పరిధిలో నిత్యం దేవునికి పూజలు జరిపిస్తూ ప్రజల సుఖ సంతోషాల కోసం ఎల్లప్పుడు అందుబాటులో ఉన్న చిట్టి (బాలాజీ) వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించి పూజలు నైవేద్యాలు ఎల్లప్పుడూ ఆ స్వామివారికి సమర్పించే ఆ చిట్టితల్లి ఆదివారం రోజు కూడా ఘనంగా నిర్వహించి ఊరందరికీ అన్నదాన కార్యక్రమం చేపట్టి అందరికీ అన్నప్రసాదాలు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో సిఐ ఫనిధర్, ఎస్సైలు రాణా ప్రతాప్, దిలీప్, వంశీధర్ కానిస్టేబుల్ ఐలయ్య, నవీన్, బి ఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి,కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజలు అందుకున్న వినాయకుడు

**శుభ తెలంగాణ :**నిజామాబాద్ జిల్లా మొస్రా మండలంలోని గోవూర్ గ్రామంలో నవరాత్రుల పాటు వివిధ కూడలిలో కొలువుదీరినా విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేసిన భక్తులు పూలమాలలు అర్చనలు అభిషేకాలు చేసి స్వామి వారికి పంటలు బాగా పండాలని గ్రామం చల్లగా ఉండాలని కోరుతూ దర్శనం చేసుకున్నారు.

# ఇబ్రహీంపట్నం లో కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం

- కాంగ్రెస్ లో చేరిన మున్సిపల్ చైర్ పర్సన్ కప్పరి స్రవంతి చందు
- పాల్గొన్న టిపిసిసి ఉపాధ్యక్షుడు మల్ రెడ్డి రంగారెడ్డి
- కిషన్ రెడ్డి అక్రమాలను అరికట్టాలి అంటే కాంగ్రెస్ తోనే సాధ్యం
- కిషన్ రెడ్డి చేసే అక్రమాలపై విచారణ చేపించి జైలుకు పంపుతాం



**ఇబ్రహీంపట్నం, శుభ తెలంగాణ :**ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్ పర్సన్ కప్పరి స్రవంతి చందు కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా వందలాది మందితో భారీ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి సాయి ఫంక్షన్ హాల్ లో కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు మల్ రెడ్డి రంగారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం గ్రూప్ రాజకీయాలు లేకుండా అందరం కలిసి కాంగ్రెస్ అభ్యర్థిని ఎమ్మెల్యే గా గెలిపించుకోవాలని అన్నారు.ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే అక్రమాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి అని అన్నారు. కాంగ్రేస్ కుటుంబ సభ్యులు అందరూ కలిసికట్టుగా ఉండి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ని గెలిపించుకోవాలని ఇబ్రహీంపట్నం లో ఎవరికి టికెట్ వచ్చిన తాను నాయకత్వం వహించి గెలిపిస్తానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి చేసే అక్రమాలపై విచారణ చేపించి జైలుకు పంపుతాం. మంచిరెడ్డి చంచల్ గూడ జైలుకు పోవడం తప్పదు గాంధీ సోనియా గాంధీ ప్రకటించిన 6 గ్యారెంటీ పథకాలు పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది.రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీ, జాతీయ నాయకులతో తెలంగాణ లో భారీ బహిరంగ సభలు కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తుంది.అక్టోబర్ మొదటి వారం లో కర్ణాటక ముఖ్యమంత్రి తో బీసీ డిక్లరేషన్ ప్రకటన తో కర్ణాటక రిజల్ట్స్ తెలంగాణ లో పునరావృతం కావటం ఖాయంమని అన్నారు.అన్ని సర్వేలు కాంగ్రెస్ కి అనుకూలంగానే ఉన్నాయి. ఊహించని మెజారిటీ తో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో కి వస్తుంది. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధిరామయ్యా హాజరయ్యే సభకు నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో హాజరు కావాలి. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు న్యాయం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి మహిపాల్,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి,టీపీసీసీ సభ్యులు కొత్త కురుమ శివకుమార్, మర్రి నిరంజన్ రెడ్డి,జిల్లా మహిళా అధ్యక్షురాలు జయమ్మ,యంజల్ మహిళా అధ్యక్షురాలు కొత్త కురుమ మంగమ్మ శివకుమార్, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు మల్లిక, సీనియర్ నాయకులు శేఖర్ గౌడ్, రాష్ట్ర, జిల్లా బ్లాక్,మండల, మున్సిపాలిటీల నాయకులు, ఎంపీపీ లు, జడ్పీటీసీ లు మున్సిపల్ చైర్మన్ లు వైస్ చైర్మన్ లు, కౌన్సిలర్ లు,ఎంపీటీసీ లు, సర్పంచ్ లు మహిళా, యువజన, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సెల్ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటుచేసిన రవికుమార్ యాదవ్



**శుభ తెలంగాణ :**రంగారెడ్డి అర్బన్ జిల్లా యువ మోర్చా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా " సేవా సప్తాహం " కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా యువమోర్చా రంగారెడ్డి అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కైతాపురం జితేందర్ అధ్వర్యంలో మాధాపుర్ లో నిర్వహించిన రక్తదాన శిబిరం ప్రారంభించి యువతకు సర్టిఫికెట్స్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ గారు అందజేశారు.
సందర్భంగా రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లా అర్బన్ యువ మోర్చా నాయకులు ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరం కార్యక్రమాన్ని అభినందిస్తూ . దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాలను, అభివృద్ధి ,సంక్షేమ కార్యక్రమాలను నిరంతరం ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచిస్తూ ప్రతి ఒక్కరు విధిగా రక్తదానం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ యాదవ్ , ఆనంద్, నవీన్ రెడ్డి, మహేందర్ యాదవ్, రాజేందర్ రెడ్డి, లింగస్వామి, శివకుమార్, మంజునాథ్, గోపి యువ మోర్చా నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ రామానుజనగర్ కాలనీలో ప్రతిష్టించిన గణనాధునికి ప్రత్యేక పూజలు..

- హాజరైన మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి..
- వేముల బ్రదర్స్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం..



**అబ్దుల్లాపూర్మెట్, శుభ తెలంగాణ :**తుర్కయంజాల్ మున్సిపాలిటీలోని మునగనూర్ గ్రామం 15వ వార్డ్ లోని శ్రీ రామానుజనగర్ కాలనీలో ప్రతిష్టించిన గణనాధుని దగ్గర వేముల బ్రదర్స్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి ( బంటీ ) అన్న విచ్చేసి గణనాధుని దర్శించుకోని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వివిధ కాలనీలలో ప్రతిష్టించిన గణనాధులను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డ్ కౌన్సిలర్ %ఓ% మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వేముల స్వాతి అమరేందర్ రెడ్డి,1వ వార్డ్ కౌన్సిలర్ సంగీత మోహన్ గుప్తా, మాజీ ఎంపిటీసీ నక్క రమేష్ గౌడ్, మాజీ సర్పంచ్ నక్క రాధిక శ్రీనివాస్ గౌడ్, నర్సింగ్ రావు హరినాయక్, జెర్కొని రాజు,15వ వార్డ్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దోమలపల్లి శివ కుమార్, శశికాంత్ రెడ్డి, భూపతి, శ్యామ్, యాదగిరి మరియు వివిధ కాలనీల అధ్యక్షులు, కాలనీ పెద్దలు, కాలనీ వాసులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## మూడవ సారి తుంగతుర్తి ఎమ్మెల్యే కిషోర్ గెలుపు కొరకు ప్రత్యేక పూజలు



**శుభ తెలంగాణ :** యాదాద్రి భువనగిరి జిల్లా శ్రీ లక్ష్మీనరసింహ స్వామి టెంపుల్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మూడవ సారి సీఎం గా రావాలని తుంగతుర్తి శాసనసభ్యులు డా. గదారి కిశోర్ కుమార్ మూడవ సారి ఎమ్మెల్యే గా రావాలని అత్యధిక మెజారిటీతో గెలిచి హ్యాట్రిక్ సాధించాలని శ్రీ యాదగిరి లక్ష్మి నరసింహ స్వామివారిని మొక్కుకొని స్వామి వారిని దర్శించుకున్న బీఆర్ఎస్కేవి తుంగతుర్తి నియోజకవర్గ ఇంచార్జి గౌడిచర్ల సత్యనారాయణ గౌడ్ బీఆర్ఎస్కేవి తుంగతుర్తి మండల ఉపాధ్యక్షులు కె.సోమేశ్ మరియు బీఆర్ఎస్కేవి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బీఆర్ఎస్కేవి మాజీ అధ్యక్షులు రూప్సింగ్ బీఆర్ఎస్కేవి రాష్ట్ర అధ్యక్షులు జి. రాంబాబు యాదవ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. నారాయణ, వేముల మారయ్య, నల్ల భారతి, శివశంకర్ మాధవి వెంకట్ రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు వివిధ కార్మిక సంఘాల నాయకులు హాజరు కావటం జరిగింది.

## కార్యకర్తల కుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ



**శుభ తెలంగాణ :**పాలకుర్తి నియోజకవర్గం పెద్దవంగర మండలం రామచంద్ర తండా గ్రామంలో పానుగోతు భాష (40) మృతి చెందారు విషయం తెలుసుకున్న పా లకుర్తి నియోజకవర్గం నాయకురాలు టిపిసిసి సభ్యురాలు శ్రీ హనుమండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు పెద్దవంగర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్ మృతుడి నివాసానికి చేరుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారితో మాట్లాడుతూ భాషా చనిపోవడం చాలా బాధాకరం మీ కుటుంబానికి మీకు ఎప్పుడు ఎల్లవేళలా అండగా ఉంటామని వారు వారికి ధైర్యం చెప్పి ఆర్థిక సాయం అందజేశారు.
ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు దుంపల కుమారస్వామి, తోటకూరి శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు రంగు మురళి గౌడ్, పట్టణ అధ్యక్షులు అనపురం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి ఓరుగంటి సతీష్, బీసీ సెల్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, ఎస్టీ సెల్ అధ్యక్షులు సీతారాం నాయక్, కిసాన్ సెల్ అధ్యక్షులు కాలేరు కర్ణాకర్, పన్నీరు వేణు, దంతాలపల్లి రవి, ఉపేందర్, జాటోత్ వెంకన్న, జాటోత్ మంజిలాల్, రాములు లచ్చు అమర్ సింగ్ దసరు వెంకన్న, తదితరులు పాల్గొన్నారు

## "ప్రగతి యాత్ర"లో భాగంగా 113వ రోజు ఎమ్మెల్యే పర్యటన...

మల్లికార్జున్ నగర్, కాలనీల్లో మాజీ కార్పొరేటర్ కె ఎం గౌరీష్ తో కలిసి ఎమ్మెల్యే పాదయాత్ర...




**కుత్బుల్లాపూర్ శుభ తెలంగాణ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 131 డివిజన్ కుత్బుల్లాపూర్ పరిధిలోని "ప్రగతి యాత్ర"లో భాగంగా 113వ ఎమ్మెల్యే కె పి వివేకానంద్ పర్యటించారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ నగర్ లో మాజీ కార్పొరేటర్ కె ఎం గౌరీష్ తో కలిసి పాదయాత్ర చేస్తూ పూర్తి చేసిన అభివృద్ధి పనులను పరిశీలించి మిగిలి ఉన్న పనులను తెలుసుకున్నారు. కాగా గడిచిన ఏళ్లలో కాలనీల్లో మెరుగైన వసతుల కల్పనకు కృషి చేసినందుకు ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు. శాలువాలతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మిగిలి ఉన్న, సీసీ రోడ్ల పనులను పూర్తి చేసేలా సహకారం అందించాలని ఎమ్మెల్యే ని కోరగా.. అక్కడే ఉన్న సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు ఇచ్చారు. వాటిని త్వరలోనే పూర్తి చేయాలన్నారు.
అనంతరం వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో వారి మద్దతు సంపూర్ణంగా ఉంటుందని తెలియజేస్తూ కె పి వివేకానంద్ ని ముచ్చటగా మూడవసారి బారి మెజారిటీతో ఎమ్మెల్యేగా గెల్పించుకుంటాం అని అందరు ఏకగ్రీవ తీర్మానంచేసారు.
తదనంతరం కాలనీల్లో ఏర్పాటు చేసిన పలు వినాయక మండపాలను సందర్శించి విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నివహించారు.ఈ కార్యక్రమంలో అధికారులు, మాజీ మేడ్చల్ కమిటీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రవీందర్ యాదవ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు నార్లకంటి బాలయ్య, సురేందర్ రెడ్డి, రమణ రెడ్డి, అజయ్, వెంకటేష్, నజీర్, ఆంజనేయులు, శంకర్ దాస్, మహేష్, ఖలీల్, బ్రిజేష్, సతీష్, అక్బర్, మల్లేష్, స్థానిక నాయకులు శ్రీనివాస్ గుప్త, గోపాల్ రెడ్డి, రమేష్, రామ్ మోహన్ నాయుడు, పుష్పలత, నిర్మల, కాలనీల సంక్షేమ సంఘాల అద్యేక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## గణనాధుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన జర్నలిస్టు బాలరాజు




**వలిగొండ శుభ తెలంగాణ :**వలిగొండ మండల కేంద్రంలోని రఘురామ ట్రేడర్స్ ఎదురుగా గణేష్ మండపం దగ్గర నాలుగో వార్షికోత్సవ సందర్భంగా జర్నలిస్టు గొలనుకొండ బాలరాజు కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు .పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు ప్రసాదాలు అందించినారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది.

## ఆపన్న హస్తం కోసం ఎదురుచూపు.

- పరామర్శించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేపాక.శంకర్
- వికలాంగుల మండల అధ్యక్షులు రుద్ర తిరుపతి.



**గూడూరు మహబూబాద్ శుభ తెలంగాణ :**అతనిది ఒక దయనీయ పరిస్థితి ఎవరికి చెప్పుకోవాలో తెలియదు ఎవరికోసం ఎదురు చూడాలో తెలియదు.తండ్రి కొన్ని సంవత్సరాల క్రితమే మరణించాడు.తల్లి గుండె ఆపరేషన్ చేయించుకుని కన్న కొడుకు సాదుతాడని ఆశతో ఆ తల్లి ఎదురుచూపు అమ్మకు తన వంతు సహాయంగా తన మీద వచ్చే పింఛన్తో కుటుంబాన్ని పోషిస్తూ ఎవరీ మీద ఆశపడకుండా జీవనం కొనసాగిస్తున్నారు. మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలోని వికలాంగుల పోరాట సమితి మండల అధ్యక్షులు రుద్ర తిరుపతి అనే వ్యక్తి బతుకు జీవుడా అంటూ జీవనం కొనసాగిస్తూ వికలాంగుల కోసం నిత్యం పోరాడుతూనే ఉండేవాడు. అతని పరిస్థితి చుట్టుపక్కల ఉన్నవారు అయ్యో పాపం అన్న మాటకు ఆమడ దూరంలో ఆ కుటుంబ పరిస్థితి ఉన్నది. కూలి పని చేసి తల్లిని పోషించాలన్న ఆయన కోరిక, ఆలోచన అలగానే మిగిలిపోయింది.ఎందుకంటే అంగవైకల్యం కలవాడు ఏ పని చేయలేని దౌర్భాగ్య స్థితి ఆయనకు రావడం ప్రజల మనసులను ఒక్కసారిగా కలిసి వేసింది. పుట్టింది పెద్ద కులంలోనైనా కుటుంబ పరిస్థితులు మాత్రం దీనస్థాయికి దిగజారింది. గత కాలంలో ఆయన తండ్రి రుద్ర బిక్షపతి జాతకాలు చెప్పుకుంటూ అందరి తలలలో నాలుకలాగా మెదిలిన ఆయన ఒక్కసారిగా పక్షవాతం వచ్చి కొన్ని ఏండ్లు మంచాన పడి మరణించడంతో అందరికీ మంచి భవిష్యత్తు చూపిన ఆయన ఇప్పుడు మా భవిష్యత్తు ఎవరు చూడాలంటూ ప్రతి ఒక్కరినీ అడిగే పరిస్థితి ఆ కుటుంబంలో నెలకొన్నది. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు ఎవరైనా వారికి తగిన విధంగా సహాయం చేయాలని ఊరు ప్రజలంతా కోరుకుంటున్నారు. అందరితో కలిసిమెలిసి తిరిగి ప్రతి సంఘంలో ముందుండి నడిపించి ఆ సంఘానికి ఆయన దూరంలో ఉన్న అయ్యో నా వికలాంగుల సైన్యానికి ఏమైనా లోటు ఏమైనా జరుగుతుందన్న ఆలోచన ప్రతిరోజు ఆయన మనసులోనే మెదులుతున్నది. ఇప్పటికైనా ఎవరైనా అధికారులు గానీ రాజకీయ వేత్తలు, వార్డు మెంబర్లు, ఎంపీటీసీలు, సర్పంచులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు గాని ఉంటే మా కుటుంబానికి సహాయం చేయాలని ప్రతి ఒక్కరిని వేడుకుంటున్నామంటూ రుద్ర తిరుపతి వేడుకున్నారు.

## గ్రామాల అబివృద్ధికి కెసిఆర్ పెద్దపీట

**తులేకలాన్ లో 92 లక్షల అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి**

**శుభ తెలంగాణ :**కేసీఆర్ ప్రభుత్వంలో గ్రామాలకు పెద్ద పీట వేస్తున్నారు అని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు.ఇబ్రహింపట్నం మండలంలో తులేకలాన్ గ్రామంలో 92 లక్షలతో జై భీమ్ కమిటీ హాల్,రెడ్డి కమిటీ హాల్, డ్వాక్రా భవనం గ్రామంలో రోడ్,డ్రైనేజీ వివిధ అదివృద్ధి పనులను ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి,రాష్ట్ర పోలీస్ శాఖ అదనపు డిజిపి బత్తుల శివధర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బీఆర్ఎస్ ప్రభుత్వ అయంలోనే గ్రామాలు అభివృద్ధి పథంలో ముందంజలో ఉన్నాయని చెప్పారు.సీఎం కెసిఆర్ హయంలో చిన్న చిన్న గ్రామాలను కూడా గ్రామపంచాయతీలుగా మార్చి అభివృద్ధి విషయంలో ఎంతగానో కృషి చేస్తున్నారు.శివధర్ రెడ్డి యువజన సంఘంగానికి 180 గజాలు ఇవ్వడం సంతోషకరమైన విషయం అన్నారు. ఇబ్రహీంపట్నం నుండి కప్పడ్,తులేకలాన్ మీదిగా గున్ గల్ వరకు రోడ్ విస్తీర్ణం కొరకు 23 కోట్లు నిధులను విడుదల చేస్తామని అన్నారు. మహిళల కొరకు ఖాళి స్థలం ఉంటే డ్వాక్రా భవనానికి మరో 10 లక్షలు మంజూరు చేస్తాం,అలాగే గ్రామ అభివృద్ధి కొరకు నిధులు నిధులకు కేటాయిస్తాం. తులేకలాన్ నుండి ధర్మాన్నగూడ వరకు బీటు రోడ్డుకు కూడా నిధులు మంజూరు చేస్తాం అని తెలిపారు.డిజిపి బత్తుల శివధర్ రెడ్డి మాట్లాడుతూ.. సత్తు వెంకట్ రెడ్డి అడిగినట్టుగా వైకుంఠధానానికి షెడ్డు, గ్రంథాలయానికి కొరకు తన గ్రామానికీ తన వంతు కృషి చేస్తామని అన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మన్ సత్తు వేంకటరమణరెడ్డి, యంపిపి కృపేష్, సర్పంచ్ చిలుకల యాదగిరి, యంపిటిసి నాగటి నాగలక్ష్మి,వార్డ్ మెంబర్స్ పంబలి నాగేష్, కోర్వి రామకృష్ణ,మండల పార్టీ అధ్యక్షుడు చిలుకల బుగ్గరాములు, యూత్ మక్కపల్లి బాలరాజు,కోర్వి మధు,పార్టీ నాయకులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 29న జరిగే మంత్రి హరీష్ రావు పర్యటనను విజయవంతం చేయాలి

- మద్దిరాల మండలం నుంచి భారీగా బీఆర్ఎస్ శ్రేణులు తరలి రావాలి
- జిల్లా రైతు బంధు సమితి కోఆర్డినేటర్ ఎస్ ఎ రజాక్



**శుభ తెలంగాణ :** ఈనెల 29న తుంగతుర్తి మండల కేంద్రంలో జరిగే మంత్రి తన్నీరు హరీష్ రావు పర్యటనను విజయవంతం చేయాలని సూర్యాపేట జిల్లా రైతు బంధు సమితి కోఆర్డినేటర్ ఎస్ ఎ రజాక్ కోరారు. ఆదివారం మద్దిరాల మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.తుంగతుర్తి మండల కేంద్రంలో వంద పడకల ఆసుపత్రితో పాటు రోడ్డు విస్తరణ పనులు, కల్వర్టు నిర్మాణంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనకు రాష్ట్ర ఆర్థిక, వైద్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డిలు హాజరుకానున్నట్లు తెలిపారు. మద్దిరాల మండలం నుంచి 4వేల మందికి పైగా జన సమీకరణకు తీసుకెళ్ళేందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ డైరెక్టర్ రవీందర్ రావు, వైస్ ఎంపీపీ శ్రీరాం రెడ్డి మరియు వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు గ్రామ శాఖ అధ్యక్షులు రైతుబంధు కోఆర్డినేటర్లు బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాలు నాయక్ సమక్షంలో కాంగ్రెస్ లోకి భారీ చేరికలు



**చింతపల్లి శుభ తెలంగాణ :**మండలం లోని.కుర్మేడు. గొల్లపల్లి. ప్రశాంత పూరి తాండలనుంచి నేడు దేవరకొండ మాజీ ఎమ్మెల్యే బాలునాయక్ గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే బాలునాయక్ గారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో దేవరకొండ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం అందరూ కష్టపడి పనిచేయాలని కార్యకర్తలను కోరారు. ఈకార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ సంజీవ్ రెడ్డి.మండల పార్టీ అధ్యక్షులు నాగబుషన్. ఎంపీపీ భవాని-పవన్. వైస్ ఎంపీపీ యాదగిరి గౌడ్. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ యాదవ్.దొంతినేని వెంకటేశ్వర రావు. నెరడుగొమ్ము మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణ. చందంపేట అధ్యక్షుడు బధ్య నాయక్.పి ఏ పల్లి అధ్యక్షుడు ఎల్లయ్య యాదవ్.చింతపల్లి మండల కార్యనిర్వాహక అధ్యక్షుడు నర్సింహారెడ్డి. జిల్లా కాంగ్రెస్ నేతలు వెంకటయ్య గౌడ్.గోవర్ధన్ రెడ్డి.యుగేందర్ రెడ్డి. రవి నాయక్.హరి నాయక్.దొంతి రెడ్డి.మల్లెపల్లి వైస్ ఎంపీపీ వెంకటేశ్వర్లు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్.నియోజకవర్గ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ.ఎన్ఎస్ యుఐ నియోజకవర్గ అధ్యక్షుడు కుమార్ నాయక్.కుర్మేడు మాజీ ఎంపీటీసీ శ్రీశైలం. శేఖర్. యువజన కాంగ్రెస్ నేతలు శేఖర్ గౌడ్.రహీమ్. మధు నాయక్.వసంత్. ఫుల్ సింగ్.పాల్గొన్నారు

# సమ్మె చేస్తున్న కార్మికులకు సంఘీభావం హాథిరామ్ నాయక్

- సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలి
- ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అంటున్న కార్మికులు



**టేకులపల్లి శుభ తెలంగాణ :**ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బీజేపీ టీచర్స్ సెల్ జిల్లా కన్వీనర్ వి.హాథిరామ్ నాయక్ భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ సమీపంలో టీ పి టి ఎఫ్ సంఘం అధ్వర్యంలో ధర్నా చేస్తున్న కేజీబీవీఉపాధ్యాయులకు పూర్తి మద్దతూ తెలియజేస్తూ వారికి సుప్రీమ్ కోర్ట్ తీర్పు ప్రకారం బేసిక్ పే సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని హెల్త్ కార్డ్ సౌకర్యం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నకు డిమాండ్ చేసారు తరువాత జిల్లా విద్యాశాఖ కార్యాలయం లో సీనియర్ అసిస్టెంట్ దుర్గాప్రసాద్ మెమోరాండం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో టీపీటీఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ హరిలాల్ నాయక్ జిల్లా నాయకులు బాలు నాయక్ రత్నాకర్ రమేష్ రాంబాబు కేజీబీవీ టీచర్స్ వి.పార్వతి సీతా సుహాసిని లక్ష్మి వరలక్ష్మి తదితరులు పాలుగోన్నారు
తరువాత సమీపంలో ధర్నా చేస్తున్న మిడ్ డే మీల్స్ మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాలు పెంచాలని హెల్త్ కార్డ్ సౌకర్యం కల్పించాలని ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు
తరువాత 14 రోజులనుండి ధర్నా చేస్తున్న అంగన్వాడీ టీచర్స్ %డ%హెల్పర్స్ ల ధర్నా శిబిరన్ని సందర్శించి వారికి పూర్తి మద్దతు తెలియజేస్తూ వారికి బేసిక్ పే 26"000 ప్రకటించాలని హెల్త్ కార్డ్ సౌకర్యం కల్పించాలని ఇన్సూరెన్స్ కల్పించాలని రిటైర్ అయినా అంగన్వాడీ తచర్స్ కు 100000 పది లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్ హెల్పర్ లకు 5'0000 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో గుగులోత్ హరిలాల్ నాయక్ బాలు నాయక్ రత్నాకర్ రమేష్ ప్రసాద్ సురేష్ తదితరులు పాలుగోన్నారు

# బయో పేరిట భారీ దోపిడీ

- గిరిజన రైతులే లక్ష్యంగా.. మిరపనారు విక్రయం
- మా వాటా ఇంత.. మీరు ఇచ్చేది ఎంత.?
- అవగాహన లేని వారికి లైసెన్స్
- చోద్యం చూస్తున్న అధికారులు

**నర్సింహులపేటు శుభ తెలంగాణ :**పెస్టిలైజర్ షాప్ లలో యజమానులే మిరపనారు అమ్మకాలు చేస్తున్న సంఘటన మండలంలోని పలు గ్రామాలలో చోటుచేసుకుంది. మండలంలోని పెట్లైజర్ షాప్ యజమాని ఏకంగా ఆయన షాపులోనే మిరప నారను దించుకొని, అమాయకమైన గిరిజన రైతులను ఆసరాగా చేసుకుని విచ్చలవిడిగా విక్రయాలు చేస్తున్నారు. మండలంలో విచ్చలవిడిగా నకిలీ మిరప నారు, బయో క్రిమిసంహారక మందులతో వ్యాపారులు రైతులను నట్టేట ముంచుతున్నారు. వ్యవసాయ అధికారులు క్రిమిసంహారక మందుల వ్యాపారులతో కుమ్మక్కై నామమాత్రంగా తనిఖీలు చేసి చేతులు దులుపుకుంటున్నారు. అమాయక రైతులను ఆసరాగా చేసుకుని కొందరు వ్యాపారులు రైతులకు అధిక ధరలకు క్రిమిసంహారక మందులు విక్రయాలు చేపడుతున్నారు. రైతులకు మందులు కొనుగోలు చేసినప్పుడు రైతులకు బిల్లులు ఇవ్వకుండా వ్యాపారులు డైరీలో రాసుకుని విక్రయాలు జరుపుతున్నట్లు సమాచారం. నకిలీ క్రిమిసంహారక మందులను అరి కట్టవలసిన వ్యవసాయ శాఖ అధికారులు వ్యాపారులకు డీలర్లకు డిస్ట్రిబ్యూటర్లకు వత్తాసు పలుకుతున్నారు. అనే ఆరోపణలు మండల వ్యాప్తంగా బలంగా వినిపిస్తున్నాయి వ్యాపారులు. మార్కెట్లో ప్రతి దుకాణంలో క్రిమిసంహారక మందుల వివరాలు బోర్డులో ధరల వివరాలు స్టాక్ వివరాలు పొందుపరచి ఉండాలి కానీ అవి ఏమీ పెట్టకుండా ఇష్టానుసారంగా విక్రయాలు జరుపుతున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు సరైన పర్యవేక్షణ లేకపోవడంతోనే మండల వ్యాప్తంగా నకిలీ మిరప నారు, క్రిమి సంహారక మందుల విక్రయాలు జరుగుతున్నట్లు ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. మార్కెట్లో దొరికే క్రిమిసంహారక మందులు అసలు ఏఓ నకిలీవో తెలియక రైతులు లబోదిబోమంటున్నారు. ఎటువంటి లైసెన్స్ లేకుండానే గ్రామంలో విక్రయాలు చేపడుతున్నారు. వ్యాపారులకు సరైన అవగాహన లేకపోవడం, పైగా ప్రశ్నిస్తే ఎదురు దాడికి దిగుతున్నట్లు పలు రైతులు ఆరోపిస్తున్నారు. లైసెన్సుడు వ్యాపారులకు కనీస పరిజ్ఞానం లేకపోవడం వారికి వ్యవసాయ శాఖ అధికారులు ఎలా లైసెన్సులు ఇచ్చారో.. అవగాహన లేని వారికి లైసెన్స్ ఇవ్వడంపై మండల రైతులు, రైతాంగం బగ్గు మంటుంది. ఇప్పటికైనా వ్యవసాయ శాఖ అధికారులు కళ్ళు తెరిచి నాణ్యమైన క్రిమిసంహారక మందులు విక్రయాలు జరిపేందుకు చొరవ చూపాలని






రైతులు కోరుతున్నారు.

# అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఏజేఆర్

పది సంవత్సరాలుగా అన్నదానం చేస్తున్న విద్యానగర్ కాలనీవాసులు



**వలిగొండ శుభ తెలంగాణ :**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పహిల్వాన్ పురం గ్రామంలో విద్యానగర్ కాలనీవాసులు గణేష్ నవరాత్రి 11వ వార్షిక ఉత్సవాలు అంగరంగ వైభవంగా ఈ ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రోజున కాలనీవాసులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏ జే ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా ఎలిమినేటి జంగారెడ్డి మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలు జరుపుకున్న విధంగా ఈ మధ్యన కార్యక్రమంలో కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అందరూ సహకరించాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తుమ్మల వెంకటరెడ్డి, కస్తూరి సత్యనారాయణ వట్టి పెల్లి సిద్దులు, రెండో వార్డు నెంబర్ బి ధనుంజయ బంధారపు నరసింహ ఏ మాధవరెడ్డి ,బంధారపు నిఖిల్, బందారపు లింగస్వామి కల్లెం మహేష్ ,తాందూరి సుదర్శన్ చారి, శ్రీకాంత్ చారి గ్రామ పెద్దలు మహిళలు చాలామంది పాల్గొన్నారు.

# వినాయకుని మండపం వద్ద మహా అన్నదానం

- రవీందర్ గౌడ్



**శుభ తెలంగాణ :** చింతపల్లి మండలంలోని ఈరోజు సాయి రెడ్డిగూడెం గ్రామపంచాయతీలో స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అన్నదాన కార్యక్రమంలో పగడాల కనకయ్య ఫౌండేషన్ చైర్మన్ ముత్తు పాల్గొన్నారు అలాగే తన వంతు సహాయంగా పదివేల రూపాయలు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమంలో సాయి రెడ్డిగూడెం గ్రామ సర్పంచ్ కేశగొని రవీందర్ గౌడ్ కమిటీ సభ్యులు అందరూ పాల్గొన్నారు

# పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే హరిప్రియ

**టేకులపల్లి శుభ తెలంగాణ :**టేకులపల్లి, బద్దు తండ, ఎర్రాయి గూడెం, మొక్క%శీ%పాడు, కిష్టారం, లచ్చగూడెం, గంగారం, చింతోని చిలుక, ముత్యాలంపాడు క్రాస్ రోడ్, గ్రామపంచాయతీలలో సిసి రోడ్లు ప్రారంభోత్సవం, నూతన గ్రామపంచాయతీ భవనాల శంకుస్థాపన, 2 కోట్ల17 లక్షల,50 వేల డి ఎం ఎఫ్ టి . ఈ జి ఎస్ .నిధులతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొమ్మెర్ల వరప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి బోడ బాలు నాయక్, జిల్లా నాయకులు బానోత్ రామా నాయక్, కంబంపాటి చంద్రశేఖర్ రావు,మండల అధికార ప్రతినిధి బానోత్ కిషన్ నాయక్, రైతు బందు సమితి అధ్యక్షులు లక్కినేని శ్యామ్, మండల ఉపాధ్యక్షులు చీమల సత్యనారాయణ, మండల కో ఆప్షన్ మౌలాన్, పి ఏ సి ఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాస్



చౌదరి, దళపతి శ్రీనివాసరావు,కాలే ప్రసాద్ రావు, ఇస్లావత్ బాలు,ఉండేటి బసవయ్య, జాల మురళి, జాటోత్ నరేష్, బానోత్ రవి, జరుపుల లచ్చు,దరావత్ బాలాజీ,గుగులోతు కృష్ణ,,కుమ్మరి గురవయ్య,తావుర్య, మంద రాజు, లాకావత్ రాజశేఖర్, బల్లెం బిక్షం, తదితరులు పాల్గొన్నారు

# నారాయణఖేడ్ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేయాలి

- నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి
- నారాయణఖేడ్ ప్రాంత సమగ్ర అభివృద్ధికి 5000 కోట్ల ప్రత్యేక ప్యాకేజీ కేటాయించాలి
- బసవేశ్వర ఎత్తి పోతల ప్రాజెక్టు పనులు వెంటనే ప్రారంభించాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్



**శుభ తెలంగాణ :**సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాలు కల్పించాలని ఖేడ్ ప్రాంత ప్రాంత సమగ్ర అభివృద్ధి కోసం 5000 కోట్ల ప్రత్యేక ప్యాకేజీ కేటాయించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అతిమేల మాణిక్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఆదివారం రోజు సిపిఎం నారాయణఖేడ్ ఏరియా కమిటీ సమావేశం స్థానిక సిఐటియు కార్యాలయంలో జరిగింది ఈ సందర్భంగా అతిమేల మానిక్ మాట్లాడుతూ ఖేడ్ ప్రాంతంలో అనేక వనరులు పాలకుల చిత్తశుద్ధి లేకనే వాటిని వినియోగించడం లేదని అన్నారు. "అన్ని ఉన్నా అల్లుని నోట్లో శని" అన్నట్లు ఈ ప్రాంత పరిస్థితి అని అన్నారు సమగ్ర అభివృద్ధి కావాలంటే పరిశ్రమలు ఏర్పాటు బసవేశ్వర ఎత్తిపోతల ప్రాజెక్టు పూర్తి చేయడం మినీ యూనివర్సిటీ రైల్వే లైన్ జాతీయ రహదారి పూర్తి వైద్యం ప్రజలకు అందుబాటులోకి తేవడం వంటివి పూర్తి చేయాలని ఇది పూర్తి కావాలంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఖేడ్ ప్రాంతానికి 5000 కోట్ల ప్రత్యేక ప్యాకేజీ నిధులు కేటాయించాలని అన్నారు పరిశ్రమలు ఏర్పడితే యువకులకు ఉపాధి అవకాశాలు దొరుకుతాయని బసవేశ్వర ఎత్తిపోతల ప్రాజెక్టు శష్యశ్యామలం అవుతదని రైతులకు ఎంతో మేలు జరుగుతూనే ఉన్నారు ప్రభుత్వం పునాదిరాళ్లు వేయడం తప్ప వాటిని అమల్లోకి తేవడం లేదని అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జెడ్ ప్రాంత ప్రజలపై నిర్లక్ష్యం విడనాడి సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమోస్తామని హెచ్చరించారు
ఈ సమావేశంలో సిపిఎం ఏరియా కమిటీ కార్యదర్శి చిరంజీవి నాయకులు కొటారి నర్సింలు అరుణ్ కాన్సిరాం రమేష్ సతీష్ తదితరులు పాల్గొన్నారు

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన పంజాల రామాంజనేయులు గౌడ్



**వలిగొండ శుభ తెలంగాణ :**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ఎదుల్లగూడెం గ్రామానికి చెందిన మునుకుంట్ల బాల్ శేట్టయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు. మునుకుంట్ల బాల్ సెట్టయ్య గౌడ్ కుటుంబానికి భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పంజాల రామాంజనేయులు గౌడ్ వారి కుటుంబానికి, ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, ప్రాదేశిక సభ్యులు గూడూరు వెంకటరెడ్డి చేతుల మీదుగా బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు గూడూరు యాదిరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు కాసుల బాలయ్య గౌడ్, ఉప సర్పంచ్ మునుకుంట్ల భార్గవి పాండు, వార్డు మెంబర్లు కొలను ధనమ్మ ప్రతాప్ రెడ్డి,గూడూరు శ్రీనివాస్ రెడ్డి, ఎర్ర అశోక్ రెడ్డి, మరియు కార్యకర్తలు ఏనుగు మధుసూదన్ రెడ్డి, గూడూరు మహేందర్ రెడ్డి, మామిడి నరసింహారెడ్డి, గునిగంటి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎక్స్పో ఫోటో ఎగ్జిబిషన్ ను విజయవంతం చేయాలి

● ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరించిన ఫోటోగ్రాఫర్లు



**చౌటుప్పల్ శుభ తెలంగాణ :** చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆదివారం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు భీమిడి మాధవ రెడ్డి ఆధ్వర్యంలో అక్టోబర్ 6.7.8. తేదీలలో హైదరాబాద్ లోని ఎల్బీనగర్ లోని కేబీఆర్ కన్వెన్షన్ హాల్ లో నిర్వహించే ఫోటోగ్రాఫర్ల పండుగ ఎక్స్పో పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎగ్జిబిషన్ కార్యక్రమానికి ఫోటో వీడియో గ్రాఫర్లు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తోర్పునూరి సాయిలు గౌడ్, ప్రధాన కార్యదర్శి సుక్క స్వామి, కోశాధికారి వనం రుషి, కందగట్ల కృష్ణ ,పగడాల శంకర్, చింతల గణేష్, ఉడుగు రమేష్ గౌడ్, గంగాపురం కాటమరాజు గౌడ్ ,విశ్వనాధ్, చంద్రశేఖర్, తంబరేణి రవీందర్, తోర్పు నూరి మల్లేష్ గౌడ్, రోషన గారి రాఘవేందర్ గౌడ్, మెట్టు రామచంద్రారెడ్డి, నందగిరి పరమేష్ , రాజపేట శివ, కుమార్ చారి, తీరం దాసు, రమేష్, మీసాల సుధాకర్, భోగ చంద్రశేఖర్, పాండు తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుడి ఆశీర్వాదంతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి

● దండ హిమబిందు అరుణ్ కుమార్



**చౌటుప్పల్ శుభ తెలంగాణ :** చౌటుప్పల్ పురపాలక పరిధిలోని చత్రపతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఆదివారం స్థానిక కౌన్సిలర్ దండ హిమబిందు అరుణ్ కుమార్ దంపతులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గణనాథుడికి ఘనంగా పూజలు నిర్వహించి అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పురపాలక పరిధిలో ప్రజలంతా భక్తిశ్రద్ధలతో గణేష్ నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయడం చాలా ఆనందదాయకమన్నారు. ప్రజలంతా ఆ గణనాథుడి ఆశీర్వాదంతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు దేప రాజు, జటంగి కృష్ణ, నెలికంటి నరసింహ, గుణమోని రాములు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు గంట నవీన్. సభ్యులు గంట నరేందర్ సాగర్, నాగరాజు, మల్లేశం, బొబ్బల రాజశేఖర్ రెడ్డి, మేకల బాల్ రెడ్డి, ఒంటెద్దు బాలరాజు, దోర్నాల శివ, గజ్జల శ్రీకాంత్, దేవర బోయిన హరీష్, మధు, నాగరాజు, రమేష్, చింటూ, రాకేష్, జానీ, యాదయ్య, దేవర బోయిన గోపాల్, మలిగే శ్రీను అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## గణపతి పూజలో పాల్గొన్న జడ్జి మహతి వైష్ణవి

● చౌటుప్పల్ కోర్టులో అన్నదాన కార్యక్రమం
● అన్నదాతను సన్మానించిన బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వాకిటి నరసింహారెడ్డి




**చౌటుప్పల్. శుభ తెలంగాణ :** చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్ట్ ఆవరణలో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద వినాయక చవితి వేడుకలను న్యాయవాదులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చౌటుప్ప ల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి మహతి వైష్ణవి ముఖ్యఅతిథిగా పాల్గొని గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణపతి ఉత్సవాలను భక్తులు శాంతియుతంగా నిర్వహించుకోవాలని అన్నారు. అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వాకిటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదాత అడ్వకేట్ గంగాదేవి రవీందర్ ను ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ పాల పరమేష్, ఉపాధ్యక్షుడు తాడూరి పరమేష్, జెల్లా రమేష్, పి మహిపాల్ రెడ్డి, బొమ్మ శశిధర్, స్వాతి, ఎలమోని శ్రీనివాస్, చలపతి, ఉడుగు శ్రీనివాస్, బిక్షపతి, బడుగు శ్రీకాంత్, ఎండి ఖయ్యూం, జంగయ్య, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలోకి పలువురు చేరిక



**శుభ తెలంగాణ :** అడ్డగూడూరు మండలం లక్ష్మీదేవికాలువ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చింత ఎల్లయ్య, దేవకమ్మ,చింత సైదులు,చింత అనిత,శివకోటి ప్రసాద్,బాసాని యాదగిరి, వారితో పలువురు బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ మరియు యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ లోకి చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడ్డగూడూరు మండల పీఏసీఎస్ చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నక్క అబ్బయ్య మాజీ గ్రామశాఖ అధ్యక్షుడు బొమ్మగాని నాగయ్య తదితరులు పాల్గొన్నారు.నూతనంగా బీఆర్ఎస్ పార్టీలోకి చేరిన వారిని గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# ఎర్రబెల్లికి ఓటమి కాయం

● ఎర్రబెల్లి ట్రస్టు ద్వారా మహిళలకు సాయం చేకూరలే
● బిఆర్ఎస్ కండువా కప్పుకుంటూనే కుట్టు మిషన్లు ఇస్తాం
● జాబ్ మేళలో కూడా మేము చెప్పిన వాళ్ళకి ఉద్యోగాలు
● ముందే చెప్పిన సర్పంచ్ సోమ నరసింహ రెడ్డి



**శుభ తెలంగాణ :** మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ మరియు పంపిణీ చేస్తామని చెప్పి మీరు కాంగ్రెస్ వారు మీకు కుట్టుమిషన్ ఇవ్వము,అని మహిళలను కించపరిచిన సంఘటన పెద్దవంగర మండలం బొమ్మకల్ గ్రామంలో చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళ్తే...మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మహిళలకు ఉచిత కుట్టుమిషన్ల శిక్షణ నేర్పించి,మరియు మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ చేస్తామని గతంలో మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు చెప్పారు.కానీ కుట్టు మిషన్ల పంపిణీలో అవకతవకలు నెలకొల్పాయి. చిట్యాలలో జరిగిన కుట్టుమిషన్ పంపిణీ కార్యక్రమంలో మహిళలకు దక్కని మర్యాద.. మీరు కాంగ్రెస్ వాళ్లు,మీ భర్తలు కాంగ్రెస్ కండువా కప్పుకొని కాంగ్రెస్ పార్టీలో తిరుగుతున్నారు..కాబట్టి కాంగ్రెస్ వాళ్లకు కుట్టుమిషన్లు ఇవ్వబడవు,అని బొమ్మకల్ సర్పంచ్ సోమా నరసింహ రెడ్డి మహిళలకు విభేదాలు చూపుతూ చెప్పసాగారు. అయితే మంత్రి ఇవ్వొద్దని చెప్పారా....లేదా చోట లీడర్స్ ఇవోద్దని ,, కుట్ర పొందుతున్నారా...అని మహిళలు ఆశ్చర్య పోతున్నారు.పంపిణీ కార్యక్రమంలో మహిళలకు అందరికి ఇచ్చారు,అక్కడి నుండి ట్రాక్టర్ ధ్వరా స్థానిక సర్పంచ్ నరసింహ రెడ్డి బొమ్మకల్ గ్రామానికి తెచ్చారు,అయితే మాకు కుట్టుమిషన్ ఇవ్వమని అడిగితే మీ భర్తలను బిఆరెస్ కండుక కప్పుకొని అప్పుడు వచ్చి కుట్టు మిషన్ తీసుకెళ్లు,అని మొఖం మీద చెప్పారు.కుట్టు మిషన్ల పంపిణీలో మీ భర్తలు, బిఅరెస్ కండువా కప్పుకుంటేనే మీకు కుట్టు మిషన్లు పంపిణీ చేస్తామని స్థానిక సర్పంచ్ నరసింహ రెడ్డి బాటంగానే చెప్పసాగారు. దీంతో మహిళలు రోడ్డెక్కి ధర్నా చేపట్టారు.మహిళలు మాట్లాడుతూ మహిళ సంఘాల సిసి సుధాకర్,మా దగ్గరికి వచ్చి ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ధ్వరా మహిళ సంఘాలకు ఉచిత కుట్టుమిషన్ లు పంపిణీ చేస్తున్నారని, కుట్టుమిషన్ శిక్షణ శిబిరానికి వెళ్లి కుట్టడం నేర్చుకుంటే అదే కుట్టు మిషన్ మీకు ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మీకు ఇవ్వబడును అని చెప్పడంతో, మేము మా సంఘం సభ్యులు గ్రూపు వెళ్లి ప్రతి రోజు బస్ చార్జీలు పెట్టుకొని వెళ్లి నేర్చుకున్నాము కానీ పంపిన కొచ్చే సమయంలో మీ భర్తలు కాంగ్రెస్లో తిరుగుతున్నారు, అని మాకు కుట్టు మిషన్లు ఇవ్వకుండా, మా మనోభావాలు దెబ్బతీసే విధంగా మాట్లాడుతున్నారు.అదేవిధంగా ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ధ్వారా... జాబ్ మేళాలో కూడా మేము చెప్పిన వారికి మాత్రమే జాబ్స్ ఇస్తారు...మీరు కూడా డిగ్రీ చేశారుగా..మీకు రాకుండా చేస్తాను,అని చెప్పారు.మీ భర్తలకు మీరు చెప్పండి బిఅరెస్ కండువా కప్పుకొమ్మని,అని చెప్పారు. మేం చెప్తే మా భర్తలు వినరు.. అని సమాధానం ఇస్తే మీరు లవ్ మ్యారేజ్ కదా... చేసుకున్నది మీరు చెప్తే ఎందుకు వినరు అని విగట సమాధానం చెప్పసాగారు. లేదు సార్ మేమైనా ఎదురు సమాధానం చెప్తే వాళ్లు మమ్మల్ని కొడతారు అనే సమాధానం మేము ఇచ్చినప్పుడు మీరేం చేస్తున్నారు అమ్మ మీరు కూడా తిరిగి కొట్టండి అని సమాధానం ఇచ్చ సాగారు.ఈ విధంగా గ్రామంలో ప్రతి ఒక్కరినీ బిఅరెస్ లో అందరూ చేరాలని బెదిరిస్తున్నారు.

### కుట్ర రాజకీయాలు బంద్ చేయ్

ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ మహిళలకు ఆదరణంగా ఉండడం అనేది ఒక బూటకం. మహిళల కోసం కుట్టు మిషన్ నేర్పించి కుట్టు మిషన్ల పంపిణీ చేస్తామని చెప్పిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఇప్పుడు మహిళల పట్ల మహిళల మనోభావాలను దెబ్బతీసే విధంగా చేయడం సరికాదని పెద్దవంగర కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు హెచ్చరించారు. అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ సర్పంచు సోమా నరసింహ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకుంటేనే కుట్టు మిషన్ లు ఇస్తామని చెప్పడంలోనే కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని అర్థమైపోయింది. ఇప్పటికైనా ఎర్రబెల్లి దయాకర్ రావు ఓటమి ఖాయమని కచ్చితంగా పాలకుర్తి నియోజకవర్గం లో హనుమాన్ల ఝాన్సీ రెడ్డి గెలుపు కలర్ ఐపోయింది.ఇప్పటికైనా ఎర్రబెల్లి దయాకరరావు కుళ్ల రాజకీయాలు చేయడం మనేయి...వెంటనే కుట్టుమిషన్ లు అందని మహిళలకు పాలకుర్తి టీపీసీసీ సభ్యురాలు కాంగ్రెస్ నాయకురాలు ఆధ్వర్యంలో కుట్టుమిషన్ లు ఇప్పయడం జరుగుతుంది. కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు బిసు హరికృష్ణ గౌడ్

## పేదల ఆకలి తీర్చడం మనందరి కర్తవ్యం

● క్లాత్ డొనేషన్ బాక్స్ ప్రారంభం
● మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు




**చౌటుప్పల్ శుభ తెలంగాణ :** ఆకలితో అలమటిస్తున్న వారి ఆకలిని తీర్చడం మన అందరి కనీస బాధ్యత అని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు అన్నారు. చౌటుప్పల మున్సిపాలిటీ పరిధిలో గల పేదలకు బట్టలు, పుస్తకాలు, ఆహార పదార్థాలు, చిన్నపిల్లలకు బొమ్మలు అందించాలన్న ఆశయంతో హెచ్ఆర్సీ రైట్ టు ఇన్ఫర్మేషన్ ట్రస్ట్ ఎన్జీవో సంస్థ క్లాత్ డొనేషన్ బాక్స్ ను ఏర్పాటు చేయడం జరిగింది.
ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ వెన్ రెడ్డి రాజు ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన చేతుల మీదుగా ఆదివారం ప్రారంభం చేయడం జరిగింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆకలితో చాలామంది బాధపడుతున్నారు అలాంటివారి ఆకలి తీర్చడం మనందరి కర్తవ్యం అని అన్నారు.
మనం రోజు వృధా చేసే భోజనాన్ని ఇక్కడ అందించినట్టయితే అది పేదలకు ఆకలి తీరుస్తుందని, అదేవిధంగా పుస్తకాలు ఇవ్వడం వల్ల పేదలకు కూడా సరస్వతి కటాక్షం కలుగుతుందని అన్నారు.
అంతేకాకుండా క్లాత్ డొనేషన్ బాక్స్ 24 గంటలు పేదలకు అందుబాటులో ఉంటుందని ఎవరైనా సరే దాతలు ఇచ్చిన వాటిని పేదలు ఎప్పుడైనా తీసుకోవచ్చునని తెలియజేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఆలె నాగరాజు, ట్రస్ట్ సభ్యులు చిన్నోజు సాయినాథ్, మధు ,బన్నీ ,హరికృష్ణ ,గణేష్ తదితరులు పాల్గొన్నారు.మునుకుంట్ల బాల్ శెట్టయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు. మునుకుంట్ల బాల్ సెట్టయ్య గౌడ్ కుటుంబానికి భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పంజాల రామాంజనేయులు గౌడ్ వారి కుటుంబానికి, ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, ప్రాదేశిక సభ్యులు గూడూరు వెంకటరెడ్డి చేతుల మీదుగా బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు గూడూరు యాదిరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు కాసుల బాలయ్య గౌడ్, ఉప సర్పంచ్ మునుకుంట్ల భార్గవి పాండు, వార్డు మెంబర్లు కొలను ధనమ్మ ప్రతాప్ రెడ్డి,గూడూరు శ్రీనివాస్ రెడ్డి, ఎర్ర అశోక్ రెడ్డి, మరియు కార్యకర్తలు ఏనుగు మధుసూదన్ రెడ్డి, గూడూరు మహేందర్ రెడ్డి, మామిడి నరసింహారెడ్డి, గునిగంటి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుడి వద్ద అన్నదానం

● కమిటీ ఆదర్శం లో అన్నదానం
● అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న



**శుభ తెలంగాణ :** మహబూబాబాద్ జిల్లా వెంకట్రాంపురం గ్రామానికి చెందిన వెలమ బజార్ ఆదర్శంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రుల ఉత్సవాలు భాగంగా ఆదివారం నాడు మహా అన్నదాన కార్యక్రమంలో సుమారుగా 300 మంది వరకు భక్తులు పాల్గొని మండపంలో ఉన్న వినాయకుని దర్శించుకుని భోజనం చేశారు. ఈ సందర్భంగా వెలుమ బజార్ సభ్యులు మాట్లాడుతూ విఘ్నేశ్వర కృప ఎల్లవేళలా ప్రజలందరిపై ఉండి సిరి సంపదలతో ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో వర్ధిల్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఇనుగుర్తి సోమేష్, ఇనుగుర్తి హరీష్, శెట్టి తామస్, పని, రాకేష్ నవీన్, గణేష్, రంగయ్య, పాపారావు, వెంగళరావు, బండి రాజు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు......

## తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలి...

● అమరవీరుల కుటుంబాలను గుర్తించి ఆదుకోవాలి...
● ఉద్యమకారులను గుర్తించి పదివేల రూపాయల పెన్షన్ ఇవ్వాలి...
● సంక్షేమ పథకాలలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి...




**శుభ తెలంగాణ :** గార్ల మండల కేంద్రంలో నాటి ఉద్యమకారుడు జడ సత్యనారాయణ ఆధ్వర్యంలో అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పడి పది సంవత్సరాల గడిచిన తెలంగాణ ప్రభుత్వం ఉద్యమ కారులను గుర్తించకపోవడం బాధాకరమని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్రం నీళ్లు, నిధులు, నియామకాల ,కోసం కొట్లాడే తెచ్చుకున్న తెలంగాణలో ఉద్యమకారుల పరిస్థితి కూలి పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు .ఉద్యమం రోజుల్లో అటు చదువుకి దూరమై కేసుల చుట్టూ తిరుగుతూ తెలంగాణ ప్రభుత్వంలో ఉద్యమకారుల పరిస్థితి దయానియా పరిస్థితుల్లో ఉన్నది ప్రతి ఉద్యమకారులను ప్రభుత్వ గుర్తించకపోగా ఆనాడు సమైక్యవాదులుగా ఉన్న నాయకులకు ఈనాడు తెలంగాణ నాయకుడుగా చలామణి అవుతున్నారు రేపు జరగబోయే నిరాహార దీక్షలను విజయవంతం చేయాలని దీనికి ,ప్రజా సంఘాలు, కుల సంఘాలు ,యువజన సంఘాలు ,మహిళా సంఘాలు, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ కారులు ,భుక్య నాగేశ్వరరావు కొమరాజు జగదీష్ ,పిల్లలమర్రి వీరస్వామి ,తోడేటి శీను గౌడ్, కోల కుమార్ గౌడ్ ,షేక్ యాకూబ్ పాషా, సాంబశివరావు ,జానీ మియా , ఇర్రి రవి తదితరులు పాల్గొన్నారు...

Edited, Printed, Published & Owned by Sri ChandraShekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :ChandraShekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com